


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ

RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ బుధవారం 19, మార్చి 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-

# ఎస్సీ వర్గీకరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోద ముద్ర

- 59ఎస్సీ కులాలను మూడు గ్రూపులుగా వర్గీకరిస్తూ
- బిల్లును ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టింది.
- గ్రూప్-1లోని అత్యంత వెనుకబడిన 15కులాలకు ఒక శాతం రిజర్వేషన్
- మాదిగలున్న గ్రూప్-2లోని 18ఉపకులాలకు 9శాతం రిజర్వేషన్లు,
- మాలలు ఉన్న గ్రూప్-3లోని26 ఉపకులాలకు 5శాతం రిజర్వేషన్లు
- 2026 జనాభా లెక్కలు వచ్చిన వెంటనే దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచుతాం
- రిజర్వేషన్లు పెంచాలంటే సహేతుకమైన విధానం ఉండాలని
- బిల్లును శాసనసభలో మంత్రి దామోదర రాజనరసింహ ప్రవేశపెట్టారు
- బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించిన తెలంగాణ అసెంబ్లీ..
- అన్ని రాజకీయా పార్టీలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధన్యవాదాలు





## దశాబ్దాల మాదిగల ఆకాంక్ష నెరవేరిన వేళ..

- ఎస్సీ వర్గీకరణ డిమాండ్ ఈనాటికాదు..
- ఉద్యమాల నుంచి ఊపిరి పోసుకున్నవర్గీకరణ
- అమరుల ఆశయాలకు కట్టుబడిన ప్రభుత్వం
- విజినరీ లీడర్ సీఎం రేవంవత్ రెడ్డి..
- సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు
- అసెంబ్లీలో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

అక్షర విజేత, హైదరాబాద్:

అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ఐదో రోజు సీఎం రేవంత్ రెడ్డి తరపున ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఎస్సీ వర్గీకరణ హేతుబద్ధీకరణ బిల్లును ప్రవేశ పెట్టారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ రోజు చారిత్రాత్మక రోజు అని పేర్కొన్నారు. దళితుల దశాబ్దాల వర్గీకరణ కలను

-మిగతా6లో

## మోడీతో మ్యూజిక్ మ్యాస్ట్రో భేటీ !



అక్షర విజేత, హైదరాబాద్:

ప్రఖ్యాత సంగీత దర్శకుడు మ్యూజిక్ మ్యాస్ట్రో ఇళయరాజా ప్రధాని మోడీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆ ఫోటోలను ఇళయరాజా సోషల్ మీడియాలో షేర్ చేశారు. "మోడీజీతో ఇది చిరస్మరణీయమైన సమావేశం. నా 'సింఫనీ-వాలియంట్'తో సహా పలు అంశాలను మేము చర్చించాము. ఆయన ప్రశంస, మద్దతుకు నేను కృతజ్ఞుడను". అని ఇళయరాజా పేర్కొన్నారు. ఇళయరాజా ఇటీవల లండన్‌లో 'వాలియంట్' పేరుతో ఒక సంగీత కార్యక్రమాన్ని నిర్వహించిన విషయం తెలిసిందే. లండన్‌లో వెస్ట్రన్ క్లాసికల్ సింఫొనీని నిర్వహించిన తొలి ఆసియా సంగీత స్వరకర్తగా ఇళయరాజా రికార్డు సృష్టించారు.

## బెట్టింగ్ యాప్స్ కేసు..ఈడీ రంగ ప్రవేశం !



అక్షర విజేత, హైదరాబాద్:

ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల వ్యవహారాన్ని తెలంగాణ పోలీస్ శాఖ సీరియస్‌గా తీసుకుంది. తక్కువ డబ్బుతో ఎక్కువ సంపాదించవచ్చని చెప్పుకుంటూ యువతను తప్పుదారి పట్టించి బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్న ఇన్‌ఫ్లుయెన్సర్లపై పోలీసులు శాఖ ఉక్కుపాదం మోపుతోంది. ఈ కేసులో ఇప్పటికే 11 మంది సోషల్ మీడియా ఇన్ఫుయెన్సర్లపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో బెట్టింగ్ యాప్స్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. బెట్టింగ్ యాప్స్ కేసులో ఈడీ ప్రవేశించింది. పోలీసులు నమోదు చేసిన కేసు వివరాలను ఈడీ తెప్పించుకుంది. ఇప్పటివరకు బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన యూట్యూబర్‌లు, ఇన్‌ఫ్లుయెన్సర్‌ల పూర్తి వివరాలను ఈడీ కోరింది. మనీలాండరింగ్, హవాలా రూపంలో చెల్లింపులు జరిగినట్లు ఈడీ అనుమానిస్తోంది.



## 18 మందితో పాలక మండలి !

అక్షర విజేత,యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అభివృద్ధి కోసం కొత్త పాలకమండలి (ట్రస్టీల బోర్డు) ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయాన్ని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ శాసనసభలో ప్రకటించారు. తెలంగాణ అసెంబ్లీలో (మంగళవారం) దేవాదాయ చట్ట సవరణ బిల్లుపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ యాదగిరిగుట్ట ఆలయానికి ఆలయ పాలక మండలిని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటున్నట్టు తెలిపారు. 18 మంది సభ్యులతో యాదగిరిగుట్ట దేవస్థానం బోర్డు ఉంటుందని ఈ బోర్డు పదవీకాలం రెండేళ్లుగా నిర్ణయించారని, బోర్డు సభ్యులకు ఎలాంటి జీతభత్యాలు ఉండవని స్పష్టంచేశారు.

-మిగతా6లో

## ఓటర్ కార్డుకి ఆధార్ కార్డు అనుసంధానం తప్పనిసరి



వివరాలు 2లో..

# సేంద్రీయ సేద్యం భవిష్యత్తు భద్రం



- ప్రపంచ వ్యాప్తంగా రైతులకు సేంద్రీయ సాగుపై పెరుగుతున్న అవగహన
- భవిష్యత్తు అంతా సేంద్రీయ వ్యవసాయానిదే...
- ప్రజల్లో సేంద్రీయ ఆహార ఉత్పత్తులపై పెరుగుతున్న అవగాహన
- మార్కెట్‌లో సేంద్రీయ ఆహార ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్
- ఆరోగ్యకరమైన జీవన శైలికి సేంద్రీయ ఆహారమే జీవనాడి

భారత దేశంలో 4000 సంవత్సరాల క్రితమే సేంద్రీయ సాగుకు సంబంధిన ఆధారాలు లభించాయి, బ్రిటిష్ వారి కాలంలో వ్యవసాయ స్వరూపం పూర్తిగా మారి కృత్తిమ ఎరువుల, యంత్రాల వాడకం మొదలైనది. భారతదేశంలో హరిత విప్లవం తరువాత వీటి వాడకం బాగా పెరిగింది. ప్రస్తుతం ప్రపంచ దేశాలన్నీ సంప్రదాయ వ్యవసాయ పద్ధతుల స్థానంలో సేంద్రీయ సాగు వైపు మొగ్గ చూపుతున్నాయి. సంప్రదాయ సాగులో రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం ఎక్కువగా వుంటుంది అదే కాకుండా వ్యవసాయ అవసరాల కోసం ఎక్కువగా బాహ్య వనరులపై ఆధారపడడం , పనిముట్లు, యంత్రాల వినియోగం వల్ల వ్యయం అధికం కావడం వంటివి జరుగుతాయి, ఇంకా పర్యావరణం, జీవ వైవిధ్యం, నేల సారవంతతపై అత్యంత ప్రతికూల ప్రబావం చూపుతుంది..

-మిగతా6లో



## లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న మిస్ యూనివర్స్

అక్షర విజేత,యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని మిస్ యూనివర్స్ విక్టోరియా క్జార్ థెయిల్విగ్ మంగళవారం దర్శించుకున్నారు. గర్భగుడిలో స్వయంభూ లక్ష్మీనరసింహాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదట ఆలయానికి వచ్చిన ఆమెకు ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయానికి చెందిన బ్యాటరీ వాహనంలో కొండపైన ఉన్న విష్ణుపుష్కరిణి వద్దకు చేరుకుని స్నానసంకల్ప పూజలు చేశారు. అనంతరం ప్రధానాలయ ఈశాన్య

-మిగతా6లో

## 18 మందితో పాలక మండలి !

ఈ బోర్డు సభ్యులకు డీఏలు మాత్రమే ఉంటాయని మంత్రి కొండా సురేఖ వివరించారు. ఆలయ ఈవోగా ఐఏఎస్ అధికారి ఉంటారని వెల్లడించారు. బోర్డు బడ్జెట్ ప్రభుత్వ ఆధీనంలోనే ఉంటుందని.. బోర్డు ఆధ్వర్యంలోనే యాదగిరిగుట్టలో విద్యాసంస్థలను, ఆధ్యాత్మిక పాఠశాలలను నెలకొల్పి నిర్వహించవచ్చని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో రాష్ట్రంలోని దేవాలయాలకు భక్తుల తాకిడి పెరిగిందన్నారు. గతంలో యాదగిరిగుట్ట ఆలయ భక్తులకు తగినంత సౌకర్యాలు లేవని, భక్తుల కోసం భారీ మొత్తంలో ప్రభుత్వ ఖజానా నుంచి నిధులు వెచ్చించామని మంత్రి తెలిపారు.ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు పాలక మండలి అవసరమని, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పర్యవేక్షణలో ఆలయ పరిపాలన మరింత పారదర్శకంగా ఉంటుందని మంత్రి కొండా సురేఖ అభిప్రాయపడ్డారు. దేవాదాయ శాఖ పరిధిలో ఏటా రూ.100 కోట్ల ఆదాయం వచ్చే ఆలయాలను ప్రభుత్వమే నేరుగా నిర్వహించనుందని వివరించారు.

## ఓటర్ కార్డుకి ఆధార్ కార్డు అనుసంధానం తప్పనిసరి

**అక్షర విజేత, హైదరాబాద్:**

ఆధార్ కార్డు, ఓటర్ కార్డు అనుసంధానానికి ఎన్నికల సంఘం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆర్టికల్ 326, ప్రజా ప్రాతినిధ్య చట్టం 1950, సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం..ఈపీఐసీ ని ఆధార్‌తో అనుసంధానానికి ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంది. త్వరలో యుఐడీఏఐ. , కేంద్ర ఎన్నికల సంఘం నిపుణుల మధ్య సాంకేతిక సంప్రదింపులు ప్రారంభం కానున్నాయి.సీఈసీ జ్ఞానేష్ కుమార్, ఈసీలు డాక్టర్ సుఖ్‌బీర్ సింగ్ సంధు డాక్టర్ వివేక్ జోషి, కేంద్ర హోంశాఖ కార్యదర్శి, లెజిస్లేటివ్ డిపార్ట్‌మెంట్ సెక్రటరీ, యుఐడీఏఐ , కేంద్ర ఎన్నికల సంఘం సాంకేతిక నిపుణులు నేడు కేంద్ర ఎన్నికల సంఘం కార్యాలయం నిర్వచన్ సదన్ లో భేటీ అయ్యారు.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 326 ప్రకారం, భారత పౌరుడికి మాత్రమే ఓటు హక్కు ఇవ్వబడుతుంది. ఆధార్ కార్డు ఒక వ్యక్తి గుర్తింపును మాత్రమే నిర్ధారిస్తుంది. ఓటర్ కార్డును ఆధార్‌తో అనుసంధానం చేయడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 326, ప్రజాప్రాతినిధ్య చట్టం1950లోని సెక్షన్ 23(4), 23(5), 23(6)లోని నిబంధనల ప్రకారం.. సుప్రీం కోర్టు తీర్పునకు అనుగుణంగా మాత్రమే జరుగుతుందని నిర్ణయించారు. యుఐడీఏఐ కేంద్ర ఎన్నికల సంఘం కలిసి త్వరలో ముందడుగు వేయనుంది.

## ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులకు సమగ్ర సమాచారం ఇవ్వండి..

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా...**
**ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుదారుల స్థలం క్షేత్రస్థాయి పరిశీలన...**

**అక్షర విజేత, వేములవాడ / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**



ఎల్.ఆర్.ఎస్. 2020 దరఖాస్తుదారులు సమగ్ర సమాచారం ఇవ్వాలని ఆయా శాఖల అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ రూరల్ మండలం అగ్రహారం పరిధిలోని అజెన డెవలపర్స్ కు సంబంధించి శ్రీనివాస్ తన వెంచర్ లో మొత్తం 11 ఎకరాల 25 గంటల భూమి ఉండగా, దానిలో 117 ప్లాట్స్ చేసినట్లు, ఎకరం 06 గుంటలు పార్క్ కోసం వదిలినట్లు తదితర వివరాలతో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆ వెంచర్ ను కలెక్టర్, ఎల్ ఆర్ ఎస్ డిస్ట్రిక్ట్ చైర్మన్ సందీప్ కుమార్ ఝా, కమిటీ సభ్యులు వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, పీఆర్, ఆర్ అండ్ బీ ఈఈ లు, నీటి పారుదల శాఖ ఈఈ, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, ఏడీ ఎస్ఎల్ఆర్ వెంకట్ రెడ్డి, డీపీఓ, డీటీసీపీఓ అన్సార్ లతో కలిసి ఆ వెంచర్ ను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఆయా శాఖల ఆద్వర్యంలో సమగ్ర సర్వే చేసి, పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎల్పీఓ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్న మిస్ యూనివర్స్



దిశలో ఉన్న అఖండజ్యోతికి ప్రత్యేక పూజలు చేసి కొబ్బరికాయ కొట్టి తరించారు...అనంతరం తూర్పు రాజగోపురం నుండి త్రితల గోపురం గుండా ఆలయంలోకి చేరుకొని. క్షేత్ర పాలకుడైన ఆంజనేయస్వామిని దర్శించుకుని ముఖ మంటపంలో స్వర్ణ ధ్వజస్తంభానికి మొక్కి గర్భాలయంలోకి వెళ్లి, గర్భగుడిలో స్వయంభూ లక్ష్మీనరసింహున్ని దర్శించుకుని ముఖ మంటపంలో స్వామివారి ఉత్సవమూర్తులకు అష్టోత్తర పూజలు నిర్వహించారు. అనంతరం ప్రధానాలయ ముఖ మంటపంలో అర్చకులు ఆమెకు వేదాశీర్వచనం చేశారు.. ఆలయ ఈవో భాస్కర్ రావు లడ్డూప్రసాదం, స్వామివారి శేషవస్త్రాలు అందజేసి స్వామి అమ్మవార్ల ఫొటోను బహూకరించారు. మిస్ యూనివర్స్ విక్టోరియా క్జార్ థెయిల్విగ్

### శ్రీ స్వామి వారిని దర్శించుకున్న మిస్ యూనివర్స్ విక్టోరియా క్జార్ థెయిల్విగ్



ఆలయ విశిష్టత,ఆలయ సంప్రదాయము,మొదలైన వివరాలను ఆలయ ఈఓ భాస్కర్ రావును అడిగి తెలుసుకున్నారు ...

ఆలయ సందర్శన అనిర్వచనీయమని పేర్కొన్నారు.యాదగిరిగుట్ట కొండపైన ఆమెకు పూల మొక్కను అందజేసి కలెక్టర్ హనుమంతరావు స్వాగతం పలికారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోద ముద్ర

**అక్షర విజేత, హైదరాబాద్:**

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ఈ బిల్లును శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. రాజకీయాలకు అతీతంగా ఈ బిల్లుకు అన్ని పార్టీలు మద్దతు ప్రకటించాయి. ఇక 59 ఎస్సీ కులాలను మూడు గ్రూపులుగా వర్గీకరిస్తూ బిల్లును ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. గ్రూప్-1లోని అత్యంత వెనుకబడిన 15కులాలకు ఒక శాతం రిజర్వేషన్, మాదిగలున్న గ్రూప్-2లోని కులాలకు 9శాతం రిజర్వేషన్లు, మాలలు ఉన్న గ్రూప్-3లోని కులాలకు 5 శాతం రిజర్వేషన్లు కల్పించారు.

ముందుగా ఈ బిల్లును శాసనసభలో మంత్రి దామోదర రాజనరసింహ ప్రవేశపెట్టారు.. దీనిపై అసెంబ్లీలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా అసెంబ్లీలో అన్ని పార్టీలు ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం సంపూర్ణ మద్దతు పలికాయి. బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించిన తెలంగాణ అసెంబ్లీ.. రాజకీయాలకు అతీతంగా బిల్లుకు అన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయి. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..ఈ బిల్లుకు రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయని,వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. మాదిగల రిజర్వేషన్ కోసం గత ముప్పై ఏళ్లుగా పోరాటాలు చేస్తున్నారని తెలిపారు. ఈ పోరాటంలో చాలా మంది అమరులు అయ్యారని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో చనిపోయిన వారి కుటుంబాలను, మాదిగ ఉపకులాల వర్గీకరణ పోరాటంలో అమరులైన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అమరులైన వారి కుటుంబాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని హామీ ఇచ్చారు. అంతేగాక త్వరలో అమలు చేయబోయే రాజీవ్ యువ వికాసం పథకంలో కూడా అమరులైన వారి కుటుంబంలో చదువుకున్న వారు ఉంటే వారికి ప్రాధాన్యత ఇచ్చి, ఈ పథకం కింద నాలుగు లక్షల రూపాయలు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అసెంబ్లీ వేదికగా సీఎం భరోసా ఇచ్చారు.సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు మనం ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. అన్ని రాష్ట్రాల సీఎంలకు అప్పట్లో సుప్రీం నోటీసులు ఇచ్చింది.. దాంతో మనం సీనియర్ అడ్వకేట్ నీ పెట్టాం. వర్గీకరణకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది అని చెప్పాం.. న్యాయస్థానం తీర్పు ఇచ్చిన వెంటనే మేము స్పందించాం.. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రివర్గ ఉప సంఘం వేసి ప్రక్రియ మొదలు పెట్టాం.. సబ్ కమిటీ సూచన మేరకు ఏక సభ్య కమిషన్ ఏర్పాటు చేశామన్నారు. పారదర్శకంగా ఎవరికి అన్యాయం జరగకూడదు.. అనుమానం ఉండొద్దని కమిషన్ సూచన చేసిందని రేవంత్ పేర్కొన్నారు.ఇక, ఎస్సీలో 59 ఉప కులాలు ఉన్నాయి.. ఆ కులాలను మూడు గ్రూపులుగా విభజించామని సీఎం తెలిపారు. మొదటి గ్రూప్ లో 15 ఉప కులాలున్నాయి.. వారికి ఒక శాతం రిజర్వేషన్ ఇచ్చాం.. రెండో గ్రూప్ లో 18ఉపకులాలు ఉంటే వారికి 9 శాతం రిజర్వేషన్ ఇచ్చాం.. మూడో గ్రూప్ లో 26 ఉపకులాలు ఉంటే.. వారికి ఐదు శాతం రిజర్వేషన్ ఇస్తున్నామని ఆయన ప్రకటించారు. అలాగే, వివేక్ వెంకటస్వామి సూచన మేరకు జనాభా ప్రకారం రిజర్వేషన్ పెంచుతాం.. 2026 జనాభా లెక్కలు వచ్చిన వెంటనే దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచుతాం.. గ్రూపుల వారీగా పంచుతామని వెల్లడించారు. రిజర్వేషన్లు పెంచాలంటే సహేతుకమైన విధానం ఉండాలని అన్నారు.

# దశాబ్దాల మాదిగల ఆకాంక్ష నెరవేరిన వేళ..

నెరవేరుస్తున్న తమ నాయకుడు, విజినరీ లీడర్ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారికి, కేబినెట్ సబ్‌కమిట్ చైర్మన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కి, ఇతర సభ్యులకు నా హృదయపూర్వక ధన్యవాదాలని ఎస్సీ వర్గీకరణ బిల్లుపై ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రసంగించారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం కోరుతూ ఆయన ప్రసంగించారు. సామాజిక న్యాయ సాధికారతకు బాటలు వేస్తున్న నిబద్ధత గల నాయకుడు, దార్శనికుడు తమ ముఖ్యమంత్రి అని పేర్కొంటూ బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ అంశాలే ఆయన దార్శనికతకు తార్కాణమన్నారు.

వర్గీకరణ డిమాండ్ ఈనాటికాదు%%

%మంత్రి రాజనర్సింహ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ డిమాండ్ ఈనాటి కాదని, సాతంత్ర్యం వచ్చిన 15 ఏండ్లకే ఈ డిమాండ్ మొదలైందన్నారు. వర్గీకరణ కోసం ఉమ్మడి రాష్ట్రంలో అనేక ఉద్యమాలు జరిగాయని, ఎంతో మంది త్యాగాలు చేశారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా వారందరికీ మాదిగ సమాజం తరపున కృతజ్ఞతలు చెబుతూ అమరవీరులకు జోహార్లు అర్పించారు. అమరుల ఆశయాలను, దశాబ్దాల మాదిగల ఆకాంక్షను ఈ రోజు సీఎం రేవంత్‌రెడ్డి నెరవేరుస్తున్నారన్నారు.

**సుప్రీం తీర్పు ఇచ్చిన ఆరు నెలల్లోనే**

%మంత్రి రాజనర్సింహ మాట్లాడుతూ వర్గీకరణ చేసుకోవచ్చునని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన ఆరు నెలల్లోనే వర్గీకరణ చట్టం చేసుకుంటున్నామన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీ కమిట్‌మెంట్, రేవంత్‌రెడ్డి కమిట్‌మెంట్ అని పేర్కొన్నారు. 2025 ఫిబ్రవరి 4వ తేదీ(సోషల్ జస్టిస్ డే), మార్చి 18వ తేదీలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. గతంలో ఓసారి వర్గీకరణ చేసినా, కోర్టు తీర్పులతో అది నిలిచిపోయిందని, నాటి వర్గీకరణకు, నేటి వర్గీకరణకు పెద్దగా తేడాలేదన్నారు. కేవలం 1.78 లక్షల జనాభా ఉన్న 26 కులాలు మాత్రమే ఇతర గ్రూపుల్లో చేర్చబడ్డాయన్నారు. మొత్తం మాదిగల్లో ఈ 26 కులాల జనాభా 3.43 శాతమే కావడం గమనార్హమన్నారు. మిగిలిన 33 కులాలూ, పాత గ్రూపుల ప్రకారమే కొనసాగుతున్నాయని చెప్పారు.

దేశాన్ని పీడించిన అంటరానితనం%%

%మంత్రి రాజనర్సింహ మాట్లాడుతూ ప్రపంచంలో అనేక దేశాల్లో వర్ణ వివక్ష, బానిసత్వం ఉంటే, మన దేశంలో అత్యంత నీచమైన అంటరానితనం ప్రజలను పీడించిందని గుర్తు చేశారు. 19వ శతాబ్దం వరకూ అంటరానితనం బహిరంగంగానే కొనసాగిందన్నారు. ఈ అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ, ఆత్మగౌరవం కోసం మహాత్మ జ్యోతిరావు పూలె, మహాత్మ గాంధీ, రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ వంటి మహనీయులు ఎందరో పోరాటాలు చేశారన్నారు. తత్ఫలితంగా ఉపశమన చర్యలు, సంఘ సంస్కరణలు ప్రారంభమయ్యాయని చెప్పారు. 1931లోనే తొలిసారి కుల గణన చేశారని, 1936లో షెడ్యూల్డ్ కులాల జాబితాను ప్రకటించారని, మహనీయుడు అంబేద్కర్ పోరాట ఫలితంగా దళితులకు విద్య, ఉద్యోగాలు, చట్టసభల్లో 15 శాతం రిజర్వేషన్లు కల్పించారని, విద్యతోనే సమాజ పురోగతి, అభివృద్ధి అని నమ్మిన వ్యక్తి అంబేద్కర్, అందుకే విద్యావకాశాల్లో రిజర్వేషన్లు కల్పించాం న్నారు. ఆర్థిక స్వావలంభన కోసం ఉద్యోగాలు, పాలనలో భాగస్వామ్యం కోసం చట్ట సభల్లో రిజర్వేషన్లు కల్పించారని చెప్పారు.

**ఇదే వర్గీకరణకు నాంది**

%రిజర్వేషన్ల ఫలాలు షెడ్యూల్డ్ కులాల ప్రజలందరికీ వారి వారి జనాభా ప్రాతిపదికన పంపిణీ కాలేదని మంత్రి అన్నారు. ఇదే దళిత సమాజంలో ఆందోళనకు, అసంతృప్తికి కారణమైందన్నారు. 1965లోనే ఈ అంశంపై అధ్యయనం చేసేందుకు బీఎన్ లోకూర్ కమిటీని అప్పటి ప్రభుత్వం నియమించింది. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అవసరాన్ని నాడే ఆ కమిటీ గుర్తించిందన్నారు. తమ వాటా తమకు, తమ హక్కులు తమకు కావాలని ప్రజలు ఆందోళన చేయడంతో 1975లోనే పంజాబ్ ప్రభుత్వం వర్గీకరణ అమలు చేసింది. 1990వ దశకం నాటికి ఉమ్మడి రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ ఉద్యమం ఉధృతమైందన్నారు. ఫలితంగా నాటి ప్రభుత్వం జస్టిస్ రామచంద్రరాజు గారి నేతృత్వంలో 1996లో కమిషన్‌ను ఏర్పాటు చేసిందని, వెనుకబాటుతనం, జనాభా, చారిత్రక నేపథ్యం ఆధారంగా షెడ్యూల్డ్ కులాలను నాలుగు గ్రూపులుగా వర్గీకరించి, రిజర్వేషన్లు అమలు చేయాలని కమిషన్ సూచించింది.కమిషన్ సూచనల మేరకు 2000లో షెడ్యూల్డ్ కులాలను ఏబీసీడీ గ్రూపులుగా విభజించి రిజర్వేషన్లు అమలు చేశారన్నారు. అత్యంత వెనుకబడిన రెల్లి, దాని ఉపకులాలను గ్రూప్ ఏలో చేర్చి, వారికి కమిషన్ సూచనల ప్రకారం అదనపు ప్రయోజనం కల్పించారన్నారు. వారి జనాభా ప్రకారం 0.25 శాతం రిజర్వేషన్ రావాల్సి ఉండగా, 1 శాతం రిజర్వేషన్ కల్పించారన్నారు. దీన్నే ప్రిఫరెన్షియల్ ట్రీట్‌మెంట్ అన్నారు.నాడు కోర్టు కేసులతో ఆగిన వర్గీకరణమంత్రి రాజనర్సింహ మాట్లాడుతూ కోర్టు కేసులు, సుప్రీంకోర్టు తీర్పుతో 2004 నుంచి వర్గీకరణ ఆగిపోయిందన్నారు.2006లో దవిందర్ సింగ్ వర్సెస్ పంజాబ్, కేసుతో పంజాబ్‌లోనూ వర్గీకరణ ఆగిపోయిందన్నారు. నాటి నుంచి గతేడాది వరకూ వర్గీకరణ కేసులో సుప్రీంకోర్టులో విచారణ కొనసాగిందన్నారు. 2023 డిసెంబర్‌లో ప్రజలందరి దీవెనతో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, ఆ వెంటనే సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న వర్గీకరణ కేసులో, వర్గీకరణకు అనుకూలంగా వాదించేందుకు ప్రభుత్వం తరపున సీనియర్ అడ్వకేట్‌ను నియమించామన్నారు. సుదీర్ఘ విచారణ, వాదోపవాదనల అనంతరం గతేడాది ఆగస్ట్ ఒకటో తేదీన సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం చరిత్రాత్మక తుది తీర్పును ప్రకటించిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ చేసుకోవచ్చునని పేర్కొందన్నారు. వర్గీకరణకు ఎంపిరికల్ డేటాను ప్రమాణికంగా తీసుకోవాలని చెప్పింది.వర్గీకరణ లేకుండా, షెడ్యూల్డ్ కులాలలోని అత్యంత అణగారిన వర్గాలు రిజర్వేషన్లలో వారి చట్టబద్ధమైన వాటాను పొందలేరని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు షెడ్యూల్డ్ కులాలను ప్రోత్సహించే చర్యలు తీసుకోవడానికి, చట్టాలను రూపొందించడానికి ఆర్టికల్ 341 అడ్డురాదని స్పష్టం చేసిందని చెప్పారు. రాజకీయ కారణాలతో కాకుండా, అందరికీ న్యాయం జరిగేలా వర్గీకరణ చేయాలని సూచించిందని అన్నారు. ఇందుకోసం అక్షరాస్యత, వృత్తి, జనాభా, ఉద్యోగవకాశాలు, ఆర్థిక, సామాజిక పరిస్థితులను ప్రమాణికంగా తీసుకోవాలని ఆదేశించింది. దీన్నే సుప్రీంకోర్టు ఎంపిరికల్ డేటాగా వర్ణించిందని, ఎంపిరికల్ డేటా పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోయినా వర్గీకరణ చేసుకోవచ్చునని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని అన్నారు.

**తీర్పు వచ్చిన గంటలోపే**

మంత్రి రాజనర్సింహ మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన గంటలోపే, వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డిగారు ప్రకటన చేశారని గుర్తు చేశారు. దేశంలో వర్గీకరణ అమలు చేసిన మొదటి రాష్ట్రంగా నిలుస్తామని ప్రకటన చేశారు. ఇచ్చిన మాటను నిలుపుకునే లక్షణం తమ నాయకుడిదని, సుప్రీం కోర్టు తీర్పును పరిశీలించి, వర్గీకరణను అమలు చేయడానికి కేబినెట్ సబ్ కమిటీని నియమించారన్నారు. సుప్రీంకోర్టు తీర్పును పరిశీలించిన సబ్ కమిటీ, దీనిపై మరింత అధ్యయనం అవసరం అని భావించిందన్నారు. హైకోర్టు రిటైర్డ్ జడ్జితో వన్ మ్యాన్ కమిషన్ ఏర్పాటు చేసి, అధ్యయనం చేయించాలని సూచించిందన్నారు. రిటైర్డ్ జడ్జి, జస్టిస్ షమీమ్ అక్తర్ చైర్మన్‌గా వన్ మ్యాన్ జ్యుడీషియల్ కమిషన్‌ను ప్రభుత్వం నియమించిందని, రాష్ట్రంలోని పాత పది ఉమ్మడి జిల్లాల్లో పర్యటించి, క్షేత్రస్థాయిలో ప్రజల అభిప్రాయాలను కమిషన్ తెలుసుకుందన్నారు. ప్రజల నుండి మొత్తం ఎనిమిది వేలకుపైగా విజ్ఞాపనలను కమిషన్ స్వీకరించిందన్నారు. ఎస్సీల జనాభా, అక్షరాస్యత, ఉపాధి,విద్యా సంస్థలలో ప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు, ఆర్థిక స్థితిగతులు రాజకీయ ప్రాతినిధ్యాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించిందన్నారు. 82 రోజుల్లో అధ్యయనం పూర్తి చేసి, 199 పేజీల నివేదికను ఫిబ్రవరి 3, 2025 న ప్రభుత్వానికి సమర్పించిందని చెప్పారు.

# ఎమ్మెల్యే కాలే యాదయ్య చాలా మంచివాడు

అందరిని కలుపుకొని పోయే వ్యక్తిత్వం

తమ స్వార్థం కోసం ఎమ్మెల్యేను పక్కదారి పట్టిస్తున్న నాగిరెడ్డి

కాంట్రాక్టర్‌ల కోసం కకృతి పడుతున్న నాగిరెడ్డి

కాంగ్రెస్ పార్టీ నవాబ్ పేట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి



చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య చాలా మంచివాడు అని నవాబ్ పెట్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి మీడియా ముఖంగా మాట్లాడుతూ, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అందరిని కలుపుకొని పోయే వ్యక్తిత్వం ఉన్న మంచి మనిషి అని కొనియాడారు. తమ స్వార్థం కోసం తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన నాగిరెడ్డి ఎమ్మెల్యే కాలె యాదయ్యను పక్కదారి పట్టిస్తున్నాడని ఆవేదనను వ్యక్తం చేశారు. తమ కాంట్రాక్టర్ ల కోసం దిగజారుడు రాజకీయాలు చేస్తున్న నాగిరెడ్డి ని చూస్తే జాలేస్తుందని అన్నారు. నాగిరెడ్డి వలన నవాబు పేట్ మండల కాంగ్రెస్ పార్టీ కలుషితమయిందని, వెంటనే కాంగ్రెస్ పార్టీని వదిలి వెళ్ళిపోవాలని అన్నారు. నాగిరెడ్డిని రాజకీయాలలోకి తీసుకొచ్చింది మీమేనని, ప్రస్తుతం ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. నాగిరెడ్డి నీచమైన చరిత్ర అందరికీ తెలుసని, మాపై అనవసర ఆరోపణలు చేస్తే సహించేది లేదని, ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు.

# అత్యవసర సమయంలో రక్త దానం చేసి మానవత్వాన్ని చాటిన ఏఆర్ కానిస్టేబుల్ శంకర్

అక్షర విజేత సిద్ధిపేట



తాళ్లపల్లి గ్రామానికి చెందిన మహిళ సిద్దిపేట ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా అత్యవసరంగా ఆపరేషన్ సమయంలో ఏ పాజిటివ్ బ్లడ్ అవసరము ఉన్నదని పోలీస్ మిత్రులు ద్వారా సమాచారం తెలుసుకున్న ఏఆర్ కానిస్టేబుల్ శంకర్ వెంటనే స్పందించి సిద్దిపేట ఎన్ ఎస్ వి బ్లడ్ బ్యాంక్ వెళ్లి బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చికిత్స పొందుతున్న ఆమె యొక్క కుటుంబ సభ్యులు అత్యవసర సమయంలో బ్లడ్ డొనేట్ చేసిన కానిస్టేబుల్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొప్పు రాజశేఖర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన

మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు పి.ఆనంద్ మాదిగ



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

భారతీయ జనతా పార్టీ నూతన జిల్లా అధ్యక్షుల నియామకంలో భాగంగా వికారాబాద్ జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ కొప్పు రాశేఖర్ రెడ్డిని సోమవారం సాయంత్రం ఏకగ్రీవంగా వారి పార్టీ పెద్దలు నియమించారు. ఈ సందర్భంగా స్థానిక వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఆయన ఆఫీసులో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు కమాల్ రెడ్డి, మురళి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

–తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్

అక్షర విజేత గజ్వేల్ :

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామనికి చెందిన కుమ్మరి లచ్చయ్య (50) అనారోగ్యంతో మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్ మంగళవారం రోజు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపి,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల మహేష్,తాడెం గణేష్,చెక్కల రాములు,మ్యాకల శ్రీనివాస్, కుమ్మరి పోచయ్య,సత్తయ్య,ఎల్లయ్య,బాలస్వామిలతో కలిసి ఆర్థిక సహాయం అందజేశారు.



# తెలుగు ఉపాధ్యాయుడు నరేందర్ సేవలు అభినందనీయం

## మోడల్ స్కూల్స్ డిప్యూటీ డైరెక్టర్.. ప్రిన్సిపాల్ ని ప్రశంసించిన డిప్యూటీ డైరెక్టర్..





అక్షరవిజేత,దౌల్తాబాద్ :

దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్ సర్ మరియు తెలుగు ఉపాధ్యాయులు నరేందర్ అధ్వర్యంలో మంగళవారము నాడు తెలుగు భాష సంబరాలు ఘనంగా జరిగాయి.ముఖ్య అతిథిగా మోడల్ స్కూల్స్ డిప్యూటీ డైరెక్టర్ దుర్గా ప్రసాద్ సర్ పాల్గొన్నారు. పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్, కిచెన్ షెడ్, స్పోర్ట్స్ గ్రౌండ్ మొదలగు వాటిని పరిశీలించి చాలా బాగున్నాయని ప్రిన్సిపాల్ ని అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాలలోని 6,7,8 తరగతులకు పద్యపఠన పోటీలు, బుర్రకథ పోటీలు, ధారాళంగా చదివే పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు..తెలుగు ఉపాధ్యాయులు నరేందర్ సుమారు 7 వేల రూపాయల విలువైన మెమొంటోలు, పరీక్ష ప్యాడ్స్, వాటర్ బాటిల్స్, 300 మంది పిల్లలకు కన్సోలేషన్ బహుమతులు తీసుకొచ్చి , డిప్యూటీ డైరెక్టర్ మరియు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా అందచేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్, ప్రిన్సిపాల్ అనర్ఘలంగా పద్య పఠనం చేసిన విద్యార్థులను, బుర్రకథ ప్రదర్శన చేసిన విద్యార్థులను, వారి ప్రతిభా నైపుణ్యాలను చూసి ఎంతో అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తమ నైపుణ్యాలను, సృజనాత్మకతను ప్రదర్శించి, తెలుగు భాష పట్ల ఉన్న ఆసక్తిని అభినందించారు.పద్యపఠన విభాగంలో 50 పద్యాలు, బుర్రకథ ప్రదర్శన, ధారాళంగా చదివే పోటీల్లో ఒక నిమిషానికి 50 నుండి 150 పదాల వరకు చదివారని అభినందించారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఈ పోటీలు నిర్వహించి విజేతలకు, విద్యార్థులందరికీ బహుమతులు ఇచ్చి ప్రోత్సహిస్తున్న తెలుగు ఉపాధ్యాయుడు నరేందర్ ని అభినందిస్తూ , పిల్లల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నందుకు ప్రశంసించారు.తెలుగు భాష అభివృద్ధి కోసం మనందరం కృషి చేయాలని, తెలుగు భాష అమ్మ భాష అని, మాతృ భాషలో ఉన్న గొప్పతనం అందరూ తెల్సుకోవాలి అని అన్నారు.అనంతరం ప్రిన్సిపాల్ డైరెక్టర్ కి మెమొంటో అందచేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయులు నరేందర్ మాట్లాడుతూ ముందుగా మాకు పూర్తిగా ప్రోత్సాహం అందిస్తూ, మా వెన్నంటి ఉండి, నిరంతరం విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రిన్సిపాల్ కి ధన్యవాదములు తెలుపుతూ మెమొంటో అందచేసి శాలువాతో సన్మానించారు.పిల్లలందరూ చాలా ఉత్సాహంగా అన్నీ పోటీలలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని అన్నారు.విద్యార్థులు అందరూ ఒకరితో ఒకరు పోటిపడి నేర్చుకున్నారని, ఈ పోటీల వల్ల చాలా మంది పిల్లల్లో చదవాలనే ప్రేరణ, కొత్త విషయాలను అభ్యసించాలనే ఉత్సాహం, పద్యాలు అభ్యసించాలనే కోరిక కలిగింది..అని తెలిపారు.పిల్లలలో ఈ విధమైన పోటీతత్వం పెరగడం అనేది..తెలుగు భాష ఉపాధ్యాయుడుగా నాకు ఎంతో సంతోషదాయకం అని అన్నారు.ఉపాధ్యాయులుగా మాకు ఇంతకంటే ఎక్కువ ఆనందం ఏమి లేదని అన్నారు..ఇంకా ఈ కార్యక్రమంలో ఇంఛార్జి శివ ప్రకాష్ సర్, ఉపాధ్యాయుల బృందం పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎల్ఆర్ఎస్ 25%ను సిద్దిపేట పట్టణ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి





అక్షర విజేత సిద్ధిపేట

ఎల్ ఆర్ ఎస్ రుసుము పై 25% తగ్గింపు రాయితీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్ ఎల్ బి తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్లు, ఆర్.పి లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఎల్ఆర్ఎస్ రుసుముపై 25% తగ్గింపు రాయితీ ప్రకటించటం జరిగినది. కావున 2020 సంవత్సరములో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్లాటు యజమానులు 31 తారీకు-03 నేల-2025 లోగా 25% రాయితీ సద్వినియోగం చేసుకొని పూర్తి ఫీజు చెల్లించాలని సూచించారు.

కమీషనర్ మాట్లాడుతూ అనధికార లే అవుట్లు మరియు ప్లాట్ల క్రమబద్దీకరణ కొరకై ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారుల కోసం పురపాలక సంఘ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ సైతంఏర్పాటు చేయడం జరిగిందన్నారు.కావున ఇట్టి 25% రాయితీ అవకాశాన్ని పట్టణ ప్రజలంతా కూడా సద్వినియోగం చేసుకొని మీ యొక్క ప్లాటును క్రమబద్ధీకరించుకోగలరు. క్రింద తెలిపిన వెబ్ సైట్ ద్వారా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారుల వారి యొక్క దరఖాస్తు ఆన్లైన్ లో ఏ స్థాయిలో ఉన్నది తెలుసుకొనవచ్చున్నారు. ఈ కార్యక్రమములో సి పీ ఓ మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.మరియు ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులపై ఏదైనా సందేహాలు ఉన్నట్లయితే హెల్ప్ లైన్ నంబర్ 9505507248 కి సంప్రదించగలరు.

# గురుకుల పాఠశాల,జూనియర్ కళాశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఎమ్.మను చౌదరి



అక్షర విజేత సిద్ధిపేట

మంగళవారం సిద్దిపేట మున్సిపాలిటీ పరిధిలోని పాత ఎల్లంకి ఇంజనీరింగ్ కళాశాలలో గల తెలంగాణ అల్పసంఖ్యాకుల గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ విద్యాసంస్థలో 75% మైనార్టీలకు, 25% ఇతరులకు సీట్లు కేటాయిస్తున్నట్లు ప్రస్తుతానికి 287 విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నట్లు ప్రిన్సిపల్ భాను ప్రకాష్ కలెక్టర్ కు తెలిపారు. దాదాపు సగానికి పైగా సీట్లు ఖాళీగా ఉన్నందున అసహనం వ్యక్తం చేశారు. ఇతర గురుకులాల్లో సీట్లు దొరక్క చాలామంది విద్యార్థులు లైన్ లో ఉన్నారని, ఈ అకాడమిక్ సంవత్సరం ముగియగానే మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో ముస్లిం పెద్దలందరితో సమావేశం నిర్వహించి. ఈ మైనారిటీ గురుకులాల్లో పిల్లలను చేర్పించే లాగా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. పదవ తరగతి విద్యార్థుల తో కాసేపుమాట్లాడారు అతి త్వరలో పరీక్షలు ఉన్నందున ఆల్ ద బెస్ట్ తెలిపారు. కఠిన సబ్జెక్టును ఎక్కువసార్లు చదవాలి. ప్రతి ఒక్కరు ఫస్ట్ క్లాస్ లో ఉత్తీర్ణత సాధించి మీకు మీ కుటుంబానికి మీరు చదివిన విద్యా సంస్థకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. మీరు తెలిపిన విధంగా డార్మెంటరీ గదిలో ఫ్యాన్లు ఏర్పాటు స్పోర్ట్స్ మెటీరియల్ ఇతరత్రా అన్ని సౌకర్యాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. 100% ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. మధ్యాహ్న సమయం కావున విద్యార్థులతో కలిసి ప్లేట్ పట్టుకొని లైన్లో నిలబడి అన్నం, కూర వడ్డించుకుని విద్యార్థులు కలిసిభోజనం చేశారు. అన్నమే కాకుండా కూరను సైతం మొత్తం తినాలని విద్యార్థులకు తెలిపారు. డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని రుచికరమైన భోజనాన్ని వండాలని సిబ్బందికి తెలిపారు.



# ఫైనాన్సియల్ లిటరసీ, ఆర్థిక అక్షరాస్యత పుస్తకావిష్కరణ సమావేశం






**అక్షర విజేత సిద్ధిపేట**

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేటి మార్కెట్ కేంద్రీకృత ఆధునిక ప్రపంచములో వ్యక్తుల, సంస్థల, మరియు వివిధ విభాగాల ఆధాయ వనరులు సమకూరే దారులు,పద్ధతులు పెరుగుతున్నప్పటికీ, అవసరాలను తీర్చుకునే అంశాలలో ఆర్థిక పరిజ్ఞాన లేమితో వెనుకబడడం జరుగుతందని, రోజు వారి కనీస అవసరాలను తీర్చుకొలేక తడబడుతు అప్పుల ఊబిలోకి లాగ బడుతున్నారని అందుకు గల ప్రధాన కారణం వారిలో 'ఆర్థిక అక్షరాస్యత లోపించడమే అని వారు పేర్కొన్నారు.వ్యయాల నియంత్రణ లేకపోవడం, భవిష్యత్తు అవసరాలను సరిగా అంచనా వేయలేకపొవడం, అత్యాశతో పెట్టుబడు దారుల ఏంపికలో తప్పుటడుగులు వేయడం, మౌలికమైన ఆర్థిక అంశాలలో కనీస పరిజ్ఞానం లోపించడం లాంటివి అటు వ్యక్తుల్లో ఇటు వ్యవస్థల్లో తక్కువ ఆర్థిక అక్షరాస్యత సూచికల అని వివరించారు.బాంకింగ్ పథకాలు, ఆర్థిక సంస్థల విధి విధానాలు, ఇన్స్యూరెన్స్, భీమా మూల భావనలు,వివిద రకాల పన్నులు, వాటి మదింపు పద్ధతులు, ఆర్థిక సంస్థలు అందించే వివిద ఋణ సౌకర్యాలు, ప్రామాణిక ఆర్థిక సంస్థలు రూపొందించే వనరుల నిర్వహణ అంశాలు మరియు పొదుపు-పెట్టుబడుల విషయంలో విదిగా అనుసరించాల్సిన సూత్రాలను డాక్టర్. గోపాల సుదర్శనం రాసిన ఈ పుస్తకంలో చక్కగా వివరించడం జరిగిందని, ప్రతి ఒక్కరికి తమ నిత్య జీవితంలో తప్పక అవసరమైన ఆర్థిక పరిజ్ఞానాన్ని క్రోడీకరిస్తు ఈ పుస్తకాన్ని రాసిన అధ్యాపకుడిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని పేర్కొంటూ డాక్టర్ గోపాల సుదర్శనం వారు సన్మానించారు.అధ్యాపకులందరు విద్యార్థులకు చిన్నతనం నుండే ఆర్థిక క్రమశిక్షణను, పొదుపు ప్రాధాన్యతను, సమర్ధవంతమైన ఆర్థిక ప్రణాళికల తయారి, పెట్టుబడుల ఆవశ్యకతను, నైపుణ్యాల అభివృద్ధి లాంటి అంశాలను సానుకూల దృక్పథంతో బోధించాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జి. సునీత, మాజీ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ అయోధ్య రెడ్డి , కళాశాల అకాడమిక్ క్వాలిటీ విభాగం కన్వీనర్ మధుసూదన్, జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసినా జిల్లా అదనపు కలెక్టర్






**అక్షర విజేత సిద్ధిపేట**

మంగళవారం రోజు అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల దుబ్బాక ను ఆకస్మిక తనిఖీ చేశారు.ఇందులో భాగంగా 10వ తరగతి విద్యార్థులతో సుమారు 45 నిముషాల పాటు మ్యాథ్స్, ఫిజిక్స్ కు సంబంధించిన అంశాలు తెల్స్ సిద్ధాంతం, పైథాగరస్ సిద్ధాంతం, కాంవెక్ కాన్కావే గురించి అడిగి వాటి గురించి అర్థం అయ్యేలా వివరించడం జరిగింది.విద్యార్థులతో నల్లబల్ల పైన ఆ రెండు సబ్జెక్టు లకు సంబంధించిన డయాగ్రామ్ లు గీయించి వారికి వాటి గురించి పూర్తిగా అర్థం అయ్యేలా వివరించింది. క్వశ్చన్స్ అడిగి అన్సర్స్ చెప్పిన విద్యార్థులు సిహెచ్.ప్రణీత్,జి.చరణ్,టి.నవీన్ కుమార్ లను అభినందించింది. వారి ఉజ్వల భవిషత్తును గురించి వివరించింది.కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అభిలషించింది. ఐ ఏ ఎస్, ఐ పి ఎస్,అధికారులు కావాలని కోరింది. బుధవారం 10 సంవత్సరాల తర్వాత నా అంతటి స్థితిలో మీరందరు ఉండాలని దీవించింది.అనంతరం వంటగదిని స్టోర్ రూమ్ ను బోజనశాలను పరిశీలించారు. వంటలో నాణ్యత ఉండాలని చెప్పారు.కొత్త మెనూ ప్రకారం భోజనం అందించాలని ఆదేశించారు.ఆహార పదార్థాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అన్నం మెత్తగా అవుతుందని అప్పుడే వండిన అన్నంను చెక్ చేసి ,డిఎమ్, సివిల్ సప్లై కి పోన్ చేసి బియ్యం నాణ్యమైనవి పాతవి ఇవ్వాలని అదేశించాడు.

ఎమ్మార్వో మన సివిల్ సప్లై డిటి తో మాట్లాడి వెంటనే ఆ బియ్యాన్ని రీప్లేస్ చేశాము.ఆర్ ఓ,ప్లాంట్ లేదని ఆ ప్లాంట్ కావాలని ప్రిన్సిపాల్ రిక్వేస్ట్ చేయగా, ఏఈ ,మున్సిపల్ దుబ్బాక తో ఎస్టిమేట్ వేయించి వినతిపత్రం సమర్పించమని నన్ను ఆదేశించింది. డైనింగ్ హాల్ లో ఈగలు ఎక్కువ వాలుతున్నాయని గమనించి వెంటనే మున్సిపల్ కమిషనర్ కి ఈగల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. కమీషనర్ వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటాన్నారు.

ఈ కార్యక్రమం ఎమ్ ఆర్ ఓ , ఎమ్ పి డి ఓ, కమీషనర్ మెడికల్ ఆఫీసర్ తదితర అధికారుల అనధికారులు పాల్గొన్నారు.

# బ్యాంకర్లు వివిధ సెక్టార్లలో ఇచ్చిన లక్ష్యాలను మెరుగు పరుచుకునేలా కృషి చేయాలి




**అక్షర విజేత సిద్ధిపేట**

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎసిఎల్బి గరిమా అగర్వాల్ మంగళవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో బ్యాంకర్లు వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన త్రైమాసిక డిసిసి, డిఎల్ఆర్ సి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రాయోజిత పథకాలు, ముద్ర లోన్ సహా అన్ని రంగాల పథకాలు, కార్యక్రమాల అమలులో నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంలో బ్యాంకర్లు, అధికారులు సమిష్టిగా కృషి వందశాతం లక్ష్యాలను సాధించాలన్నారు. ప్రయారిటి, నాన్ ప్రయారిటి సెక్టార్ లో జిల్లాలో టార్గెట్ ను త్వరగా పూర్తిచేయాలని, జిల్లాలో మంజూరైన ఋణాల వివరాలు ఆన్ లైన్ నమోదు ఆలస్యం కాకుండా చూడాలని, డైరీ, మెకనైజేషన్ పైనే ఎక్కువగా ఉన్నందున ఇతర రంగాలైన పౌల్ట్రీ, గొర్రెల పెంపకం మొదలైన వాటిపై దృష్టి సారించాలన్నారు. వ్యవసాయ, ఉద్యాన, మత్స్య శాఖలు మరియు పియం విశ్వకర్మ ఋణాల మంజూరులో బ్యాంకర్లు అవసరానికి అనుగుణంగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని తెలిపారు. అదే విధంగా లక్ష్యాల సాధనలో సమస్యలు ఎదురైనట్లయితె వాటి పరిష్కారానికి కృషి చేస్తానని, అదేవిధంగా బ్రాంచీల వారీగా గ్యాప్ లేకుండా చూసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో చివరగా నాబార్డ్ వారు జారీ చేసిన పొటెన్సియల్ లింకేజి ప్లాన్ 2025-26 ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎల్డియం హరిబాబు, డిఆర్డిఓ జయదేవ్ ఆర్యా, నాబార్డ్ డిడియం నిఖిల్,యు బి ఐ ఆర్.ఎం వికాస్, జిల్లా వ్యవసాయ, ఉద్యానవనం, పశు సంవర్ధక, పరిశ్రమలు మరియు మత్స్య మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ బ్యాంకుల మెనేజర్లు పాల్గొన్నారు.



## 28న దుర్గమ్మ తల్లి ప్రతమ వార్షికోత్సవం




**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:**

పెద్ద శంకరంపేట కేంద్రంలో ఈనెల 28 నాడు ప్రథమ వార్షికోత్సవం జరుపనున్నట్టు ఆలయ కమిటీ తెలిపింది.. 28 ఉదయం 8 గంటలకు దుర్గమ్మ తల్లికి అభిషేకాలు సాయంత్రం నాలుగు గంటల నుండి పెద్ద శంకరంపేట లోని అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో బోనాల ఊరేగింపు ఏడు గంటలకు అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ తెలిపింది.. ఈ కార్యక్రమంలో శంకరంపేట పరిసర గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.. ఈ కార్యక్రమంలో మహేష్ శర్మ పంతులు.. మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్.. సుభాష్ గౌడ్.. శ్రవణ్.. సీతారామరావు దేశ్పాండే.. రంగారెడ్డి.. విట్టల్ రెడ్డి.. కోయిలకొండ చంద్రశేఖర్.. నారాయణ.. సర్వేశ్వర్.. రవి వర్మ.. సతీష్ గౌడ్.. ఎర్ర శ్రీహరి వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కోటి తలంబ్రాల దీక్షలో చైర్మన్ బల్లి శ్రీనివాస్ దంపతులు

**గోటితో వడ్లను ఓలిచి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజుకు అందజేశారు**
**ప్రతి ఇంటిలో కోటి తలంబ్రాలు దీక్ష ఓ యజ్ఞంలా జరుగుతుంది**



**అక్షర విజేత గజ్వేల్ :**

భద్రాచల సీతారాముల కళ్యానానికి అందించే కోటి తలంబ్రాల దీక్షలో మంగళవారం రోజు మర్కూక్ మండలం అంగడికిష్టాపూర్ గ్రామంలోని ఉమామహేశ్వర దేవాలయ చైర్మన్ బల్లి శ్రీనివాస్ కుటుంభ సభ్యులు పాల్గొని రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను వలిచారు. అనంతరం శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు కి అందజేసి రామభక్తిని చాటుకున్నారు.

అనంతరం ఉమామహేశ్వ దేవాలయ చైర్మన్ బల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మా చేతులతో ఓలిచిన ఈ గోటి తలంబ్రాలు సాక్షాత్తు భద్రాచల కల్యానానికి వెళ్లడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి పుణ్య కార్యక్రమంలో మమ్మల్ని కూడా బాగా స్వాములను చేసిన రామకోటి రామరాజు కృషి,పట్టుదల అమోగం అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ దైవ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.



## మద్యం సేవించి వాహనాలు నడిపిన 17 మందికి రూ.13,000/- వేల జరిమానా

**గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి,**

**అక్షర విజేత గజ్వేల్:**

గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, మరియు ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా17 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా మంగళవారం రోజు గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ప్రియాంక, ముందు హాజరుపరచగా విచారణ చేసి 17 మందికి ? 13,000/-వేల రూపాయల జరిమాన విధించారులి

ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతు మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులతో రాష్ట్ర, జిల్లా విద్య పరిశోధన శిక్షణ మండలి సమీక్ష



అక్షర విజేత, గణపురం:

గణపురం మండలం ఆదర్శ పాఠశాల కళాశాలలోరాష్ట్ర విద్య పరిశోధన శిక్షణ మండలి పరిశోధకులు రాంబాబు జయశంకర్ భూపాలపల్లి జిల్లా విద్య పర్యవేక్షణఅధికారికె.లక్ష్మణ్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆదర్శ పాఠశాల కళాశాల లో విద్యార్థులలోఅభ్యాసనాలసామర్థ్య పరీక్షలు ఫలితాలు,పదవ తరగతి విద్యార్థుల ప్రగతి,ప్రి ఫైనల్ ఫలితాలు వారి అభివృద్ధి కోసం ఉపాధ్యాయులు చేపట్టిన ప్రణాళికల పైసమీక్షనిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో స్థానిక మండల విద్యాధికారి ఓ. ఉప్పలయ్య , పాఠశాల ప్రిన్సిపాల్ ఈ.తిరుపతి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులుపాల్గొన్నారు.ఫలితాల పట్ల,రికార్డుల పట్ల, విద్యా కార్యక్రమాల పట్ల రాష్ట్రస్థాయి పరిశీలకులుసంతృప్తినివ్యక్తంచేస్తూ ఉత్తమ ఫలితాలుసాధించడం కోసం తగుసలహాలు,సూచనలను ఇవ్వడం జరిగింది.

## స్థానిక సమస్యలపై గరిడేపల్లి ఎంఆర్ఓ బండ కవితకి వినతి పత్రం

అక్షర విజేత గరిడేపల్లి

మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గరిడేపల్లి తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి స్థానిక సమస్యలపై తాసిల్దార్ వినతి పత్రం ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి ఎస్కే యాకూబ్ మాట్లాడుతూ మండలంలో అంతర్గత రోడ్లను వెంటనే శాంక్షన్ చేయాలని పల్లె వెలుగు బస్సులను అన్ని గ్రామాల్లో నడిచే విధంగా ఒక విధంగా చర్యలు తీసుకోవాలని మునగాల నుండి వెల్దండ మీదుగా ఉత్తర్ నగర్ వరకు కోదాడ డిపో బస్సు ఇంతకుముందు నడిచేదని ఒక బస్సు కోదాడ నుండి హుజూర్నగర్ సర్వారం గానుబండ మీదుగా నడిచేది మిర్యాలగూడ డిపో బస్సు మిర్యాలగూడ నుండి నేరేడుచర్ల గరిడేపల్లి కల్మలచెరువు వేతవాకిళ్ల ఇది కూడా ఆగిపోయినది సూర్యాపేట డిపోకు సంబంధించిన బస్సు సూర్యాపేట నుండి గరిడేపల్లి అబిరెడ్డిగూడెం లక్ష్మీపురం సర్వారం మీదుగా హుజూర్నగర్ కు వెళ్ళేది ఈ బస్సు గడ్డి పెళ్ల మోడల్ స్కూల్ కి వెళ్లే పిల్లలకి సూర్యాపేట కలెక్టర్ ఆఫీస్ ఉపయోగపడేది ఇలాంటి పల్లె బస్సులన్నీ ఆగిపోవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం మండల కార్యదర్శి యాకూబ్ అన్నారు



దీంతో పాటు ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు చేసుకున్నారు రేషన్ కార్డులు ఆత్మీయ భరోసా ఉపాధి హామీ కార్డులు వృద్ధాప్య పెన్షన్లు దరఖాస్తులు పెట్టుకొని సంవత్సరం కాలం గడుస్తున్నా ప్రభుత్వం ఇంతవరకు ఈ పథకాల విషయంలో ఎలాంటి సమాధానం ఇవ్వకుండా దాటవేయటం సరైన కాదని అన్నారు వెంటనే కొత్త పెన్షన్ శాంక్షన్ చేయాలని రేషన్ కార్డులు ఇవ్వాలని సన్నబియ్యం ఇస్తానని చెప్పేసి అవి కూడా ఇవ్వటం లేదని అన్నారు వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కళ్యాణ్ లక్ష్మి పథకం తో పాటు ఆడపిల్లలకి తులం బంగారం ఇస్తానని చెప్పి హామీ ఇచ్చి అమలు చేయకపోవడం సరైనది కాదని అన్నారు వెంటనే ఈ హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య కానాల సోమయ్య అంబటి బిక్షం బోయిల్లా అర్జున్ హేమ గాని వెంకటేశ్వర్లు బొల్లెపల్లి శ్రీనివాస్ మండవ సైదులు రాయిరాల శ్రీనివాస్ మీసాల మట్టయ్య వీర రాఘవయ్య డివైఎఫ్ఐ నాయకులు కిరణ్ జుట్టుకున్న మట్టయ్య పులి గురవయ్య నంద్యాల పిచ్చిరెడ్డి మార్కపుడి వీరస్వామి నెంబర్ బోయిన వెంకన్న సంద్ర బాలయ్య పూలే గురవయ్య చుట్టుకొండ శీను ఉష యానాల బిక్షమయ్య కాజా మియా తదితరులు పాల్గొన్నారు అనంతరం తాసిల్దార్ బండ కవిత గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగినది

## డాక్టర్ యాసిష్ రాజ్‌ను వెంటనే తొలగించాలి

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి



బోధన్ గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ యాసిష్ రాజ్ మంగళవారం చిన్న అబ్బాయికి హాస్పిటల్ కి తీసుకు వెళ్లడం జరిగింది ఏంది ఏం సంగతి నువ్వు బాగా గతంలో కూడా చెట్టు నరికి వేస్తే దాన్ని కూడా పేపర్లో వేయడం ఏమిటని బెదిరించడం మరి అక్కడ ఉన్న సెక్యూరిటీ గార్డులను పిలిచి హాస్పటల్ నుంచి వెళ్తే బాగుంటది లేకపోతే బాగుండదని బెదిరించడం జరిగింది. నువ్వు ఎవడైతే నాకేంటి అని మర్యాద లేకుండా మాట్లాడిన డాక్టర్ నువ్వు ఎవరు నువ్వు ఎందుకు వచ్చావు అని బెదిరిస్తూ మందులు లేవు ఏమి లేవు గెట్ అవుట్ అని అనడంతో తీవ్ర అసహనం వ్యక్తం చేసిన నిజామాబాద్ పార్లమెంటు తెలుగు యువత ఇంచార్జ్ ఏతొండ రాజేందర్ పైన దురుసుగా ప్రవర్తించిన డాక్టర్ యాసిష్ రాజ్ పైన తగు చర్యలు తీసుకోవాలని బోధన్ సూపరిడెంట్ వెంటనే ఇలాంటి డాక్టర్లను సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## 20న కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలి



**గుగులోత్ కృష్ణా నాయక్**
**గరిడేపల్లి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు**
**కడియం వెంకట్ రెడ్డి హుజూర్ నగర్**
**వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్**

అక్షర విజేత గరిడేపల్లి

మార్చి 20వ తేదీ గురువారం నాడు సూర్యాపేట జిల్లా కేంద్రంలో, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగే సమావేశంలో ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ తెలంగాణ రాష్ట్ర ఐ.టి అండ్ మున్సిపల్ శాఖ మాత్యులు శ్రీ కేటీఆర్, విచ్చేయుచున్నారుకావున మాజీ మంత్రివర్యులు శ్రీ.గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అధ్యక్షతన.. జరిగే జిల్లా పార్టీ సమావేశంలో, కేటీఆర్ పర్యటనలో భాగంగా బీఆర్ఎస్ నాయకులు హుజూర్నగర్ నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ ఒంటెద్దు నరసింహారెడ్డి ఆదేశాల మేరకు, గరిడేపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో, వారు మాట్లాడుతూ గరిడేపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో సర్వారం పిఎసిఎస్ చైర్మన్ వీరంరెడ్డి శెంబిరెడ్డి, గరిడేపల్లి మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి, కీతవారిగూడెం మాజీ సర్పంచ్ కీత జ్యోతి రామారావు, మాజీ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు మాశెట్టి శ్రీహరి, మండల అధికార ప్రతినిధి రామ్ సైదులు, కొత్తగూడెం మాజి ఎంపీటీసీ కడియం వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తాళ్ళమల్కాపురం మాజీ సర్పంచ్ జ్యోతి గురవయ్య,మాజీ సర్పంచ్ గాలి రామకృష్ణ, మాజీ సర్పంచ్ భాస్కర్, ఉప సర్పంచ్ సైదిరెడ్డి, గడ్డిపల్లి మాజీ ఎంపీటీసీ మేకల శోభన్ బాబు,రాయినిగూడెం సీనియర్ నాయకులు బేక్కం విజయ్, బొలిశెట్టి సుధీర్, ఉమ్మడి నల్గొండ జిల్లా బీఆర్ఎస్ సోషల్ మీడియా సభ్యులు బచ్చలకూరి నాగశేఖర్,గ్రామ శాఖ అధ్యక్షులు మామిడి వెంకటేశ్వర్లు,చామకూరి అంజి,మహమ్మద్ రాజమౌళి, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కీత నాగరాజు, బండ్ల గోపాల్, ఎస్ కే అస్గర్, బీఆర్ఎస్ యూత్ నాయకులు అనంత్ నాగయ్య మరియు బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక రాష్ట్రం సాధించుకుంది

# బంగారు కొడంగల్ కోసమో? బంగారు గజ్వేల్ కోసమో? కాదు

**ప్రతి నియోజకవర్గానికి సమానంగా ఎస్డిఎఫ్ నిధులు ఇవ్వాలి**
**ఇందూర్ జిల్లా సమస్యలపై అసెంబ్లీలో గళం ఎత్తిన అర్బన్ ఎమ్మెల్యే**

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

ప్రత్యేక రాష్ట్రం సాధించుకుంది బంగారు కొడంగల్ కోసమో? బంగారు గజ్వేల్ కోసమో? బంగారు సిద్దిపేట కోసమో? బంగారు సిరిసిల్ల కోసమో? కాదని తెలంగాణ లో ఉన్న అన్ని జిల్లాల బంగారు భవిష్యత్తు కోసం రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తే ప్రతి నియోజకవర్గానికి సమానంగా ఎస్డిఎఫ్ నిధులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ సూర్యనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం అసెంబ్లీ సమావేశంలో నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ సూర్యనారాయణ జిల్లా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన వాటిని పరిష్కరించేలా క్రుషి చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. నిజామాబాదు అర్బన్ నియోజకవర్గం నుండి దాదాపు 50,000 మంది ఇందిరమ్మ ఇళ్ల పథకానికి దరఖాస్తులు చేసుకున్నారని అన్నారు. అర్బన్ నియోజకవర్గంలో స్థలం లేని లబ్ధిదారులు వేల సంఖ్యలో ఉన్నారని ప్రభుత్వం తక్షణమే మొదటి విడుతలోనే వారికీ ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం దసరా, దీపావళి, సంక్రాతి పండుగల పేర్లు చెప్తూ కాలం గడుపుతుందని అన్నారు. పేపర్ ప్రకటనలకు కోట్ల రూపాయల ప్రజాధనం ఖర్చు చేస్తూ ప్రకటనలకే పరిమితం అవుతుందని అన్నారు. అలాగే నాగారంలో 396 కలెక్టర్ బైపాస్ లో 252 డబుల్ బెడ్రూం ఇల్లులు కట్టి గత ప్రభుత్వం లబ్ధిదారులకు ఇవ్వకుండా వదిలేశారని అవి ప్రస్తుతం శితిలావస్థలో ఉన్నాయని అన్నారు వాటి మరమ్మత్తులకై గతంలో ప్రభుత్వానికి వినతి చేసేటప్పుడు, ఈ ఇళ్ల మరమ్మతు పనులకు 1.25 కోట్లు మంజూరయ్యాయని అవి నామ మంత్రం పనులకే సరిపోతాయని పూర్తి స్థాయి లో పనులు అవ్వడానికి మరో 3 నుండి 4 కోట్లు అదనంగా ఖర్చు అవుతుందని వాటిని వెంటనే విధుల చేస్తే వచ్చే జూన్ 2 తెలంగాణ అవిర్భావ దినోత్సవం కల్లా అర్హులకు అందించలని డిమాండ్ చేసారు.యావత్ తెలంగాణ ఆడబిడ్డల ఆశలు ఆశలు గానే మిగిలిపోకుండా ఉండాలంటే తక్షణమే ప్రభుత్వం పూర్తిస్థాయి లో ఇందిరమ్మ ఇళ్ల పథకం ఇప్పడి నుండి ప్రారంబిస్తారో ఎప్పుడు నూతన గృహాలకు శంకుస్థాపన చేస్తారో, గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పెండింగ్ లో ఉన్నా ఇళ్ల పంపిణి ఎప్పడికల్లా చేస్తారో సమాధానం చెప్పాలన్నారు. మంత్రి ఆవాస్ యోజన పథకం కలుపుకొని రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు ఇవ్వాలనుకుంటుందా? లేక మొత్తం ఐదు లక్షలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందో స్పష్టం చేయాలన్నారు. ఒకవేళ కేంద్ర ప్రభుత్వం నిధులు కూడా కలుపుకొని ఇస్తే ప్రకటనల్లో పథకంలో ప్రధానమంత్రి ఫోటో కూడా పెట్టాలని డిమాండ్ చేసారు. తెలంగాణ రాష్ట్రం పేరు మీద ఏర్పడ్డ తెలంగాణ యూనివర్సిటీ మెయిన్ క్యాంపస్ లో మహిళలకు 800 మందికి ఒకటే హాస్టల్ ఉంది అధ్యక్షా , ఒక రూమ్ కి 8 నుండి 10 విద్యార్థినిలు ఉంటున్నారని, దీని వల్ల వారికి హాస్టల్ లో రూములు సరిపోక చదువుకోవడానికి బాగా ఇబ్బందిపడుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మహిళలకు మరొక నూతన గర్ల్స్ హాస్టల్ నిర్మించ వలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలో అన్ని యూనివర్సిటీ లలో ఇంజనీరింగ్ కళాశాలలున్నాయి కానీ ఒక తెలంగాణ యూనివర్సిటీలో మాత్రమే లేదని తెలంగాణ యూనివర్సిటీ కి కూడా ప్రభుత్వం తక్షణమే ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేయవలసిందిగా డిమాండ్ చేసారు. నిజామాబాదు జిల్లా కేంద్రం బస్సు స్టేషన్ దారుణమైన పరిస్థితి ఉందని, ఎటువంటి మౌలిక సదుపాయాలు లేవని బస్సు స్టాండ్ అభివృద్ధికి తక్షణమే చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. నిజామాబాదు బస్సు స్టాండ్ రెన్నొవేషన్ వర్క్ అండ్ అప్ గ్రేడేషన్ కు కూడా నిధులు ఇవ్వవలసిందిగా సంబంధిత మంత్రిని కోరారు. రెన్నోవేషన్ లో భాగంగా వెయిటింగ్ ఏరియాస్, అధునాతన పార్కింగ్ వ్యవస్థ, సీసీ టీవీ, డిజిటల్ డిస్ప్లే బోర్డ్స్, బయో డిగ్రేడబుల్ టాయిలెట్స్ వంటి ముఖ్య మైన మౌలిక సదుపాయాలతో అప్ గ్రేడేషన్కు కావాల్సిన నిధులు విడుదల చేయవలసిందిగా డిమాండ్ చేసారు.నిజామాబాద్ ఐటీ హబ్‌ని భారీ ప్రాజెక్టుగా ప్రకటించి, వేలాది ఉద్యోగాలు వస్తాయని మాయమాటలు చెప్పిన గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ విఫలత స్పష్టంగా కనిపిస్తోందన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు, ఆగస్టు 9, 2023న, మాజీ ఐటీ మంత్రి కెటి రామారావు చేతుల మీదుగా ఐటీ హబ్‌ను ప్రారంభించినప్పటికీ, అది కేవలం పబ్లిసిటీ స్టంట్‌గానే మిగిలిపోయిందని అన్నారు. 600 మంది ఉద్యోగులకు అవసరమైన వసతులు ఉన్నా కేవలం 9 కంపెనీలే పనిచేస్తున్నాయని దానికి కారణం గత ప్రభుత్వ హయాంలో మోసం %-% కాంగ్రెస్ హయాంలో నిర్లక్ష్యం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క హనీమూన్ పీరియడ్ అయిపోయింది ఇప్పడికైనా సీరియస్ గా తెలంగాణ యువతకు మరి ముక్యంగా ఇందూరు. జిల్లా బిడ్డలకు ఉపాధి అవకాశ కల్పన పైన ద్రుష్టి సారించవలసిందిగా సూచించారు. ఐటీ హబ్ అభివృద్ధికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.టియర్ 1 , టియర్ 2 కంపెనీలను స్థాపించేందుకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలన్నారు. ఐటీ హబ్‌ను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తేవాలన్నారు. ఉద్యోగ అవకాశాలను పెంచేందుకు స్పెషల్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలన్నారు. నిజామాబాదు ను తెలంగాణ ఐటీ ఎక్సపెన్షన్ హబ్ గా మార్చవలసింది గా కోరారు. ప్రతి నియోజకవర్గానికి సమానమైన %ాణఖీ% నిధులు ఇవ్వాలని డిమాండ్ చేసారు. గత ప్రభుత్వ హయాంలో ఎస్డిఎఫ్ నిధులు సిరిసిల్ల, గజ్వేల్, సిద్దిపేట నియోజకవర్గాలకు మాత్రమే పోయాయాని అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో కొడంగల్, ఇతర ముఖ్య శాఖ మంత్రుల నియోజకవర్గాలకే వేల కోట్లు వెళ్తున్నాయని, ఈ ధోరణి మారాలని అయన విజ్ఞప్తి చేసారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలకు సమానంగా ఎస్డిఎఫ్ నిధులు కేటాయింపులు జరగాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల అభివృద్ధికి సమంగా ఎస్ డి ఎఫ్ నిధులు కేటాయించాలని, ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గాలను కూడా సమానంగా



చూడాలని కొరారు. ప్రజా ధనాన్ని ఒకరికి తగ్గించి మరొకరికి పెంచే రాజకీయాలు మానుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం లిప్రతి నియోజకవర్గానికి సమాన నిధులు కేటాయించకపోతే బంగారు తెలంగాణ ఎలా సాధ్యం, అవుతుందని ప్రశ్నించారు.

# సేంద్రీయ సేద్యం -భవిష్యత్తు భద్రం





**ది వరల్డ్ అఫ్ ఆర్గానిక్ అగ్రికల్చర్ 2025 వార్షిక నివేదిక ప్రకారం..**

ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా 9.9కోట్లహెక్టార్ల విస్తీర్ణంలో సేంద్రీయ సాగు జరుగుతోంది43 లక్షల మంది సేంద్రీయ రైతులు ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వున్నారు అందులో అత్యధికంగా 24లక్షల మంది భారతదేశంలోనే వున్నారు. తరువాతి స్థానాల్లో ఉగాండా (5లక్షలు), ఇథియోపియా (2లక్షలు) వున్నాయి

విస్తీర్ణం పరంగా 5.3 కోట్ల హెక్టార్లతో ఆస్ట్రేలియా మొదటి స్థానంలో, 4.5లక్షల హెక్టార్లతో ఇండియా రెండో స్థానంలో వుంది. సేంద్రీయ ఉత్పత్తుల వినియగంలో అమెరికా, యురోపియన్, కెనడా, బ్రిటన్, స్విట్టర్లాండ్, టర్కీ వంటివి ముందు వరసలో వున్నాయి .భారతదేశంలో ప్రస్తుతం సేంద్రీయ పద్ధతులను అవలభించే సర్టిఫికేషన్ కలిగిన భూమి వైశాల్యం 10.17 మెగా హెక్టార్లుగా వుంది వీటి నుండి 2.9 మిలియన్ మెట్రిక్ టన్నుల సర్టిఫైడ్ సేంద్రీయ ఆహార పదార్థాలను ఉత్పత్తి చేస్తున్నారు వీటిలో ఎక్కువగా ఆహార ధాన్యాలు, చెరుకు, నూనే గింజలు, పత్తి, సుగంధ ద్రవ్యాలు, ఔషద మొక్కలు, కాఫీ, టీ, పండ్లు, డ్రై ఫ్రూట్స్ వంటివి వున్నాయి. భారత దేశంలో సేంద్రీయ ఉత్పత్తులలో మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, కర్ణాటక ఒడిస్సా వంటి రాష్ట్రాలు మొదటి వరసలో వున్నాయి ..

సేంద్రీయ సాగులో ఈశాన్న రాష్ట్రాలు ముందుంటాయి 2016 లో సిక్కం ప్రపంచంలోనే తోలి సేంద్రీయ రాష్ట్రంగా నిలిచింది, వారి తెగలలో పూర్వ కాలం నుంచే సేంద్రీయ సాగుపై మక్కువ ఎక్కువగా ఉంటుంది..

సమస్త జీవకోటి మనుగడకి భూమే ఆధారం అలాంటి భూమిని, పంటలలో అధిక దిగుబడుల కోసం రసాయన ఎరువులు, పురుగుమందులు వాడి విషతుల్యం చేస్తున్నారు దాని వలన భూసారం తగ్గి, భూమి కలుషితమై, నీటి కాలుష్యం, పర్యావరణ కాలుష్యము జరిగి,ఆరోగ్య సమస్యలు పెరిగాయి. వీటికి ప్రత్యామ్నాయంగా సేంద్రీయ వ్యవసాయం (ఆర్గానిక్ ఫార్మింగ్) అనేది ఎంతో ఉపయోగకరంగా మారింది..

## సేంద్రీయ సేద్యంలో సవాళు ,,పరిష్కారాలు:

### దిగుబడి తక్కువగా ఉండడం

సేంద్రీయ వ్యవసాయంలో మొదట దిగుబడి తక్కువగా వస్తుంది అనే కానీ 2-3 సంవత్సరాల తరవాత దిగుబడి పెరుగుతోంది, నాణ్యత కూడా పెరుగుతోంది, పెట్టుబడి తగ్గుతుంది , దీర్ఘ కాలంలో రైతుకు, సమాజానికి చాలా మేలు జరుగుతుంది.ప్రారంభ దశలో తగ్గిన దిగుబడిని అధిగమించేందుకు రైతులకు అవగాహన కల్పించాలి.మట్టిలో పోషకాలను మెరుగుపరిచే విధానాలను ప్రోత్సహించాలి.

### మార్కెట్ సమస్యలు:

సేంద్రీయ ఉత్పత్తులకు ప్రధాన సమస్యం రైతుకు సరైన మార్కెటింగ్ సదుపాయం లేకపోవడం, సేంద్రీయ ఉత్పత్తులకు మార్కెట్ లో మంచి డిమాండ్ వుంది మిగిలిన వాటితో పోలిస్తే ధర కొంచెం అదికంగా వున్నా చాలా మంది కొనడానికి ముందుకు వస్తుంటారు ,కానీ రైతుకు వాటిని ఎలా , ఎక్కడ మార్కెట్ చేసుకోవాలో తెలియక తీవ్రంగా నష్ట పోతున్నారు అలాగే సేంద్రీయ ఆహార ఉత్పత్తుల నిల్వ కాలం తక్కువగా ఉండడం కూడా ప్రతికూలంగా మారుతుంది..

సేంద్రీయ ఉత్పత్తుల కోసం ప్రత్యేక మార్కెట్లను అభివృద్ధి చేసి ప్రభుత్వాలు ప్రోత్సాహం అందించాలి అలాగే నేరుగా వినియోగదారులకు విక్రయించే విధానాలను కూడా అభివృద్ధి చేయాలి అలా రైతే నేరుగా లబ్ధి పొందుతాడు.

### రైతులలో అవగాహన లేకపోవడం:

సేంద్రీయ వ్యవసాయం గురించి రైతులకు క్షేత్ర స్థాయిలో శిక్షణా కార్యక్రమాలు, అవగాహన కార్ర్యమాలు నిర్వహించాలి,రైతులకు మద్దతుగా నిధులను, రుణాలను అందించాలి.

### ప్రామాణికత సమస్య:

నకిలీ ఉత్పత్తులను అరికట్టేందుకు ప్రత్యేక ప్రమాణాలను (సర్టిఫికేషన్) ఏర్పాటు చేయాలి, తద్వార నిజమైన సేంద్రీయ ఉత్పత్తులు ప్రజలకు చేరువ కావడం జరుగుతుంది, అలాగే నిజమైన సేంద్రీయ రైతుకు లబ్ధి చేకూరుతుంది ప్రస్తుతం మార్కెట్ లో నకిలీ సేంద్రీయ ఆహార ఉత్పత్తులు చాలా వున్నాయి అవి ప్రజల ఆరోగ్యానికి చాలా నష్టాన్ని చేకూరుస్తున్నాయి

సేంద్రీయ వ్యవసాయంలో పరిశోధనలకు అలాగే సేంద్రీయ రైతుల ప్రోత్సాహానికి కేంద్ర ప్రభుత్వం 2005 నేషనల్ పాలసీ ఆన్ ఆర్గానిక్ ఫార్మింగ్ నీ, ఈశాన్య రాష్ట్రాలలో సేంద్రియ సాగుకు సంబంధించి సర్టిఫికేషన్ మరియు మార్కెటింగ్ కొరకు మిషన్ ఆన్ ఆర్గానిక్ వేల్యూ చైన్ డెవలప్మెంట్ ఫర్ నార్త్ ఈస్ట్ రీజియన్ ను ఏర్పాటు చేయటం జరిగింది..

వీటితో పాటు పరంపరగత్ కృషి యోజన, అత్మ నిర్భన్ భారత్, వన్ డిస్ట్రిక్ వన్ ప్రొడక్ట్ వంటివి ఏర్పాటు చేసి సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం జరుగుతుంది..

## సేంద్రీయ వ్యవసాయం అంటే ఏమిటి?



సేంద్రీయ వ్యవసాయం అనేది రసాయనిక ఎరువులు, పురుగుమందులు, మరియు ఇతర కృత్రిమ ఉత్పత్తులను ఉపయోగించకుండా, సహజసిద్ధమైన విధానాల్లో పంటలను పెంచే వ్యవసాయ పద్ధతి. ఇది సహజ ఎరువులు, జీవన ఎరువులు మరియు ప్రకృతికి అనుకూలమైన పద్ధతులు ఉపయోగించడం, దీని ద్వారా మట్టిసారాన్ని పెంచి, పర్యావరణాన్ని రక్షిస్తూ ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించడానికి దోహదపడుతుంది. ఈ విధానం ప్రకృతి సమతుల్యతను కాపాడటం, నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, మరియు దీర్ఘకాలికంగా వ్యవసాయ ఉత్పత్తిని పెంచడం వంటి ప్రయోజనాలను కలిగి ఉంటుంది.

సేంద్రీయ వ్యవసాయంలో జీవ సమతుల్యం, అధిక దిగుబడుల కోసం సహజ పద్ధతులతో పాటు పోషకాలను కూడా వినియోగిస్తారు దీనిని ఇంటిగ్రేటెడ్ ఆర్గానిక్ ఫార్మింగ్ అంటారు. అలా కాకుండా పూర్తిగా సహజ పద్ధతులతోనే వ్యవసాయం చేస్తే దానిని ప్యూర్ ఆర్గానిక్ ఫార్మింగ్ అంటారు..రైతులు వారి ప్రాంతాలను, పంటలను బట్టి నచ్చిన విధానాన్ని అనుసరిస్తారు..

### సేంద్రీయ సేద్యం ముఖ్య లక్షణాలు:

రసాయన ఎరువుల స్థానంలో సహజ ఎరువుల వినియోగం
కంపోస్ట్, వర్మీ కంపోస్ట్, పచ్చి రొట్టె ఎరువులు, గో ఆధారిత ఎరువులు మొదలైనవి వాడి మట్టిని సారవంతంగా మార్చడం.

**సహజ పురుగుమందుల ఉపయోగం:**
వెల్లుల్లి, మిరప, అరిటాకు, నిమ్మ, పచ్చి మిర్చి, వేపాకు, కషాయాలు వంటి స్వాభావిక పద్ధతులు పురుగుల నివారణకు సహాయపడతాయి.

**జీవన ఎరువుల వినియోగం:**
రైజోబియం, అజోటోబాక్టర్, పాస్ఫో బాక్టర్, పొటాష్ మొబైలేఇజింగ్ బ్యాక్టీరియా వంటి సూక్ష్మజీవులు భూమికి నత్రజని, భాస్వరం, పొటాషియం అందించడంతో పాటు భూసారాన్ని పెంచుతాయి, వీటితో పాటు ఇంకా చాలా జీవన ఎరువులు సేంద్రీయ వ్యవసాయంలో సహాయ పడతాయి..

**బహుళ పంటల సాగు (క్రాప్ రొటేషన్):**
ఒకే భూమిలో వివిధ రకాల పంటలు సాగుచేసి భూసారాన్ని కోల్పోకుండా కాపాడడం , దీర్ఘకాలం పాటు ఒకే రకమైన పంటను సాగు చేయడం వలన భూమిలో సారం క్షీణించి దిగుబడులు తగ్గడం, వ్యాధులు ప్రబలడం వంటివి జరుగుతాయి

**నీటి వినియోగాన్ని తగ్గించటం:**
సేంద్రీయ వ్యవసాయ విధానాల్లో తక్కువ నీటి వినియోగం ద్వారా నీటి వనరుల సంరక్షణ.

## భవిష్యత్తులో సేంద్రీయ వ్యవసాయం ప్రాముఖ్యత

### ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న డిమాండ్

సేంద్రీయ ఆహారానికి ప్రపంచవ్యాప్తంగా అధిక డిమాండ్ ఉంది,

రైతులకు అంతర్జాతీయంగా మంచి ధర లభించే అవకాశం కూడా వుంది ప్రజల్లో నానాటికి సేంద్రీయ ఆహారంపై అవగాహన పెరుగుతోంది, ఆరోగ్యం పై శ్రద్ధ పెరగడమే దీనికి కారణం..

### వాతావరణ మార్పులకు ప్రత్యామ్నాయం

సేంద్రీయ విధానాల్లో కార్బన్ ఉద్గారాలు తక్కువగా ఉంటాయి, గ్రీన్‌హౌస్ ఎఫెక్ట్ తగ్గుతుంది. అలాగే రసాయన ఎరువుల,పురుగుమందుల వాడకం తగ్గడం వలన పర్యావరణ కాలుష్యము కూడా తగ్గుతోంది..

### భూసార సంరక్షణ

సేంద్రీయ వ్యవసాయంలో వాడే సహజ పద్ధతులు, జీవన ఎరువులు వంటివి మట్టిలో సూక్ష్మజీవుల ఉనికిని పెంచి, భూసారాన్ని పరిరక్షిస్తాయి ..

### భవిష్యత్ తరాల ఆరోగ్యానికి రక్షణ

రసాయనాలను పూర్తిగా తొలగించి, ఆరోగ్యకరమైన ఆహారం అందించగలగడం ద్వార భావి తరాలకు అనారోగ్య సమస్యలు దరి చేరకుండా ఆరోగ్యకరమైన,ఆనందకరమైన జీవితం వుంటుంది..

పెరుగుతున్న జనాభాకు తగినంత ఆహారం ఉత్పత్తి చేయాలంటే రసాయన వ్యవసాయం వల్లే సాధ్యమవుతుందని చాలా మంది భావిస్తారు కాని అది భవిషత్తుతరాల ఆరోగ్యాన్ని నాశనం చేస్తుందనే విషయాన్నీ గుర్తించరు.

సేంద్రీయ వ్యవసాయం ద్వార మొదట్లో కొంత దిగుబడి తగ్గినా రాను రాను దిగుబడి, నాణ్యత పెరుగుతోంది దీర్ఘకాలంలో జనాభాకు సరిపడా ఆరోగ్యకరమైన ఆహారం ఉత్పత్తి అవుతుంది..

భూమిని సంరక్షించేందుకు, ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించేందుకు సేంద్రీయ సేద్యం అనివార్యంగా మారింది. రైతులు ఈ మార్గాన్ని స్వీకరించి, భూసారాన్ని పునరుద్ధరించి, ప్రకృతిని కాపాడే విధంగా వ్యవసాయం చేయడం ఎంతో అవసరం.

**‘ సేంద్రీయ వ్యవసాయమే రైతును సేద్యానికి రాజును చేసే ఆయుధం’**

జీవన ఎరువులే రైతుల జీవితాలలో వెలుగులు నింపే ఆశాకిరణాలు

రసాయన రహిత ఆహారమే ఆరోగ్యానికి రక్ష



**జి. అజయ్ కుమార్**
**వ్యవసాయ నిపుణులు.**

## సేంద్రీయ సేద్యం ప్రయోజనాలు

### భూమికి భద్రత

రసాయన ఎరువుల వినియోగం లేకపోవడం వల్ల భూమి సహజ జీవచర్య కొనసాగుతుంది.

మట్టిలో సారం క్షిణిచకుండా తేమను నిల్వ ఉంచుకుని, భూసారం పెరుగుతుంది.

### రైతులకు ఆర్ధిక భద్రత:

సేంద్రీయ ఉత్పత్తులకు మార్కెట్ డిమాండ్ ఎక్కువగా ఉండడం వల్ల అధిక ధరలు లభిస్తాయి. వ్యయం తక్కువగా ఉండడం వల్ల రైతులకు పెట్టుబడి తక్కువగా ఉంటుంది.

### ఆరోగ్యకరమైన ఆహారం:

రసాయనాల ప్రభావం లేకుండా స్వచ్ఛమైన, పోషకభరితమైన ఆహారం అందుబాటులోకి వస్తుంది. దీని వలన క్యాన్సర్, హార్మోన్ల అసమతుల్యత, కిడ్నీ వ్యాధుల వంటి సమస్యలు తగ్గుముఖం పడతాయి, ప్రజలలో చాలా వరకు అరోగ్య సమస్యలు కనుమరుగవుతాయి..

### పర్యావరణ పరిరక్షణ

నీటి కాలుష్యం, గాలి కాలుష్యం, భూసార నాశనం తగ్గిపోతాయి.
కార్బన్ ఉద్గారాలు తగ్గడం వల్ల వాతావరణ మార్పులను ఎదుర్కోవచ్చు.

### బహుళ పంటల ద్వారా స్థిరమైన ఆదాయం

ఒకే భూమిలో వివిధ రకాల పంటలు సాగుచేయడం వల్ల విస్తృత ఆదాయం పొందే అవకాశం వుంటుంది

### సేంద్రీయ వ్యవసాయంలో ఉపయోగించే పద్ధతులు

కంపోస్ట్ ఎరువు
పశువుల పేడ ,ఎండు ఆకులు, వ్యవసాయ వ్యర్థ వ్యర్థాలు కలిపి తయారు చేసే సహజ ఎరువు, దీని ద్వార భూసారం పెరుగుతుంది, మొక్కల పెరుగుదల మెరుగుపడుతుంది.
జీవామృతం, బిజామృతం, వేస్ట్ ఢీకంపోజర్,పంచగవ్య వంటివి వాడడం

**వర్మీ కంపోస్ట్**
వాన పాముల సహాయంతో తయారు చేసే ఎరువు మట్టికి పోషకాలు అందించే విధానం.
ఇది మట్టిలో సూక్ష్మజీవుల పెరుగుదలను పెంచి, భూసారాన్ని మెరుగుపరుస్తుంది.
వర్మి వాష్ కూడా చాలా ఉపయోగకరంగా వుంటుంది .

**జీవన ఎరువులు**
రైజోబియం, అజోటోబాక్టర్, పాస్ఫో బాక్టర్, పొటాష్ మొబైలేఇజింగ్ బ్యాక్టీరియా వంటి సూక్ష్మజీవులు భూమికి నత్రజని, భాస్వరం, పొటాషియం అందించడంతో పాటు భూసారాన్ని పెంచుతాయి. అలాగే జీవన ఎరువులు అయిన ట్రైకోడేర్మా , సుడోమొనస్ , మైలోరైజా , పాసిలోమైసిస్ , బాసిల్లస్ , వెర్టిసిలియం, బవేరియా, మెటరిజాం వంటివి సహజ పద్ధతుల్లో పురుగులను, తెగుళ్లను అరికట్టి నేల సావంతతను పెంచి పంట ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయి


**సహజ పురుగుమందులు**
వెల్లుల్లి, మిరప, నిమ్మ, అరిటాకు, వేపాకు,వంటి కొన్ని సహజ పదార్థాలతో పురుగుమందులు తయారు చేయడం. బ్రహ్మాస్త్రం, నీమస్రం , అగ్నాశ్రం వంటివి వాడడం , లింగాకర్షక బుట్టల వల్ల కూడా రసం పీల్చే పురుగులను సమర్ధవతంగా అరికట్టవచ్చు..

**పచ్చి రొట్టె ఎరువులు (గ్రీన్ మనరింగ్)**
శెనగలు, మినుములు , జనుము, పిల్లి పెసర వంటి నత్రజని నిర్ధారక మొక్కలను పెంచి, పంట కోసిన తర్వాత భూమిలో కలపడం కలపడం వలన భూమిలో పోషకాలు పెరిగి భూమి సారవంతంగా మారుతుంది ..



# అందరితో కలిసిమెలిసి పనిచేస్తా

జిల్లాలో బిజెపి పార్టీ విస్తరించడానికి శ్వాసక్తుల కృషి చేస్తా
వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తాం
శ్రీ అనంత పద్మనాభ స్వామిని దర్శించుకున్న
నూతన బిజెపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

జిల్లాలో ఉన్న బిజెపి పార్టీ నాయకులతో కలిసిమెలిసి పనిచేయడానికి కృషి చేస్తానని భారతీయ జనతా పార్టీ వికారాబాద్ జిల్లా నూతన అధ్యక్షుడిగా నియమితులైన డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరితో కలిసి మెలిసి బిజెపి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కలిసికట్టుగా పనిచేస్తామని అన్నారు. భారతీయ జనతా పార్టీ వికారాబాద్ జిల్లా పార్టీ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి జిల్లా పార్టీ అధ్యక్ష పదవి అందుకున్న వెంటనే మంగళవారం ఉదయం శ్రీ అనంత పద్మనాభ స్వామి నీ దర్శించుకున్నారు. అనంతరం పార్టీ నాయకులతో మొక్కుబడి తీర్చుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతగిరి గుట్టలో కొలువైన శ్రీ అనంతపద్మనాభ స్వామిని నూతనంగా నియమితులైన వికారాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షుడు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి దర్శించుకున్నారు. బిజెపి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డిని జిల్లాలో ఉన్న పలువురు బిజెపి పార్టీ శ్రేణులు కలిసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధార్మిక్ సెల్ కన్వీనర్ మోహన్ రెడ్డి, జాయింట్ కన్వీనర్ రాఘవేందర్, బిజెపి సీనియర్ నాయకులు గడిగె శివరాజు, గౌడుగు సుధాకర్ ఆచారి, పులుసు మామిడి బూత్ అధ్యక్షుడు శ్రీకాంత్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు..

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత

మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కృష్ణ యాదవ్



**అక్షర విజేత గజ్వేల్ :**

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం దామరకుంట గ్రామానికి చెందిన బక్కల బాలమని భర్త బక్కల నర్సింలుకు రాష్ట్ర ప్రభుత్వం నుండి విడుదల అయిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కృష్ణ యాదవ్ అందజేశారు. అనంతరం తాజా మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కృష్ణ యాదవ్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేద ప్రజలకు వరం లా మారిందని అన్నారు. ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ప్రైవేట్ హాస్పిటల్ లలో పెద్ద మొత్తంలో డబ్బులు ఖర్చు చేసిన పేద ప్రజలు ఈ పథకాన్ని సద్వినియం చేసుకోవాలని మండల ప్రజలకు సూచించారు. పేద ప్రజల ఆర్థిక స్తోమత గురించి ఆలోచించే మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ గాయత్రి బాల్ నర్సయ్య, పత్తి బాబు, మంతూరి సత్తయ్య, పత్తి రమేష్, వనం సంతోష్, ఎండి లతీఫ్, మహేష్, పడిగే వెంకటేష్, మదారి రాజు, కటికే నారాయణ, బచ్చన అశోక్, లింగ యాదగిరి, నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**అక్షర విజేత, మోర్తాడ్ :**

తెలంగాణ ప్రజా ప్రభుత్వం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్స్ కల్పిస్తూ తీసుకొచ్చిన బిల్లు ను శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ కమ్మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి మంగళవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా టీ పీసీసీ అధికార ప్రతినిధి బాస వేణుగోపాల్ యాదవ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా విద్య,వైద్య ఉద్యోగపరంగా 42 శాతం రిజర్వేషన్స్ ను అవకాశాలను కల్పించే విధంగా తీసుకొచ్చిన బిల్లు గొప్ప చారిత్రాత్మిక విజయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ నాయకుడు రాహుల్ గాంధీ ఆలోచన మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పగడ్బందీ సమాచారం తీసుకొని బీసీ కులగణ చేపడితే బిసిల జనాభా 56శాతం తేలిందని అన్నారు. మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాలకు వెన్నంటూ ఉందని కామారెడ్డి బీసి డిక్లరేసన్ లో మాట ఇచ్చిన ప్రకారం మాట నిలబెట్టుకొని 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని అన్నారు. బీసీ ల కుల గణన చేపట్టి అసెంబ్లీలో ఆమోదింప చేసుకోవడం దేశంలోనే మొట్టమొదటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రం అని అన్నారు. 42 శాతం రిజర్వేషన్ల అమలు కు కేంద్ర%శీ% ఆమోదం తెలిపే విధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పై కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్ మిగతా తెలంగాణ బీజేపీ ఎంపీ లు ఒత్తిడి తీసుక రావలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సుంకేట రవి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య నిమ్మ రాజేంద్ర ప్రసాద్ మాజీ ఎంపిపి గుడిసె అంజమ్మ మైనార్టీ నాయకుడు పాషా అజారుద్దీన్ మారయ్య సింగిరెడ్డి ప్రతాప్ నరేందర్ సుంకేట శ్రీను, షేక్ మూకీం, తక్కురి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్ గ్రామ గూడేనికి త్రీ-ఫేజ్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని డిసిసి అధ్యక్షునికి వినతి




**అక్షరవిజేత మామడ:**

మండలం లోని వాస్తాపూర్ పంచాయతీ పరిధిలోని రాంపూర్ గూడేనికి త్రీ ఫేజ్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావుకు గ్రామస్థులు వినతిపత్రం అందించి తమ గ్రామానికి పెంబి మండలం నుంచి సింగిల్ ఫేజ్ విద్యుత్ ఉందని, అది కేవలం గృహ అవసరాలకు మాత్రమే పనికి వస్తుందనీ దీంతో పంటలు సాగు చేసేందుకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వాపోయారు. స్పందించిన డీసీసీ అధ్యక్షుడు వెంటనే విద్యుత్ డీఈ నాగరాజు ఫోన్ చేసి రాంపూర్ కు త్రీ ఫేజ్ విద్యుత్ అందించాలని తెలిపారు.

# 10వ తరగతి పరీక్షలకు పొగడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలి

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు ఆదేశాలు**





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి పకడ్బందిగా ఏర్పాట్లు చేయాలనీ, ఎట్టి పరిస్థితుల్లో పరీక్షా కేంద్రంలోనికి సెల్ ఫోను అనుమతించకూడదని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జిల్లాలోని అధికారులను ఆదేశించారు.

మంగళవారము క్యాంపు కార్యాలయం నుండి జిల్లాలోని తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంఈఓ లు, 10వ తరగతి పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరిటెంట్ లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, ఫ్లైయి%శీ%గ్ స్క్వార్డ్ ,పోలీస్ స్టేషన్ కస్టోడియన్ లకు వీడియో కాన్ఫరెన్సు ద్వార సూచనలు చేశారు. ఈ సంవత్సరం జిల్లా నుండి బాలురు 6450 , బాలికలు 6453 మొత్తం 12903 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలను రాస్తున్నారని తెలిపారు.

ఈ పరీక్షల నిర్వహణ జిల్లా వ్యాప్తంగా మొత్తం 69 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడమైనదని అన్నారు. ఇట్టి కేంద్రాల నిర్వహణ, పరిశీలన కొరకు 20 మంది ఎమ్మార్వోలు, 20 మంది ఎంపీడీవోలు, 20 మంది ఎంఈఓ లు, 69 మంది చీఫ్ సూపరిటెంట్, 69 మంది డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, 8 మంది పోలీస్ స్టేషన్ కస్టోడియన్స్, 13 మంది రూట్ ఆఫీసర్స్, 69 మంది సెట్టింగ్స్ స్క్వాట్స్, 10 మంది ఫ్లైయింగ్ స్పాట్స్, 732 మంది ఇన్విజిలేటర్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి విద్యార్థి పరీక్ష రోజు కంటే ముందే తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాన్ని ముందుగానే తెలుసుకొని ఉండాలని,ప్రతిరోజు విద్యార్థులు పరీక్ష కేంద్రానికి ఉదయం ఒక గంట ముందుగానే చేరుకోవాలని తెలిపారు. పరీక్ష ఉదయం 9:30 నిమిషాలకు ప్రారంభం అవుతుందని, ఆలస్యంగా వచ్చిన విద్యార్థులకు ఐదు నిమిషాలు సమయం ఇవ్వబడుతుందని తెలిపారు. 9:35 వరకు విద్యార్థులకు పరీక్ష కేంద్రంలోనికి అనుమతిస్తారని తెలిపారు. ఆ తరువాత వచ్చిన విద్యార్థులను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించడం ఉండదన్నారు.పరీక్షా కేంద్రంలోనికి ప్రవేశించి ఏ వ్యక్తి దగ్గర మొబైల్ ఫోన్ ఉండడానికి వీలు లేదన్నారు. ఏఎన్ఎం ల దగ్గర మొబైల్ ఫోన్ ఉండడానికి వీలులేదని తెలిపారు. పరీక్షా కేంద్రం లోనికి ప్రవేశించి వ్యక్తులు , పరీక్ష కేంద్రం సిబ్బంది , స్క్వాడ్స్ తప్ప వేరే ఎవరు ప్రవేశించరాదని , ప్రతి విద్యార్థిని తప్పకుండా క్షుణ్ణంగా పరీక్షించిన తర్వాత ఎలాంటి మెటీరియల్స్ లేదని నిర్ధారించుకొని కేంద్రంలోనికి అనుమతించాలని తెలిపారు.ముఖ్యంగా బాలురకు, బాలికలకు ప్రత్యేకంగా తనిఖీ చేసే ఉపాధ్యాయులను టీములుగా ఏర్పాటు చేయాలని సూచించారు. నిర్ధారిత సమయానికి కంటే ముందే సిబ్బంది పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు. ప్రశ్నాపత్రాన్ని నిర్దేశించిన సమయానికి స్వయంగా సిఎస్ మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్ ప్రతి రూమ్కు తీసుకొని వెళ్లాలని తెలిపారు. పరీక్షకు హాజరు కానటువంటి విద్యార్థుల ప్రశ్నాపత్రాలను వెంటనే తీసుకొని వాటిని భద్రంగా దాచి ఉంచాలన్నారు. ఇతరులను ఎవ్వడిని పరీక్ష కేంద్రం లోనికి అనుమతించరాదని అన్నారు. కాంపౌండ్ వాల్ సరిగా లేని పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు సిబ్బందిని అదనంగా నియమించుకోవాలని తెలిపారు. సి ఎస్, డి వో లు ఇన్విజిలేటర్స్ కు పరీక్ష రోజుకు ముందు రోజు కచ్చితంగా సమావేశాన్ని నిర్వహించి స్పష్టమైన, ఖచ్చితమైన ఆదేశాలను ఇవ్వాలని సూచించారు.

ప్రతి పరీక్ష కేంద్రం లో కచ్చితంగా మంచినీటి సౌకర్యం, విద్యుత్ సరఫరా ,లైటింగ్, ఫ్యాన్స్ ఉండేవిధంగా పరీక్ష కంటే ముందు రోజే ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.

పరీక్షలు ప్రారంభమైన 21నుండి పరీక్షలు ముగిసే వరకు 03 ఏప్రిల్ వరకు పదవ తరగతి పరీక్షలకు నియమించబడిన సిబ్బంది ఎవరు కూడా ఎలాంటి సెలవులు వాడుకోకూడదన్నారు. పరీక్ష కేంద్రంలోనికి మధ్యాహ్న భోజన కార్మికులు, ఒకే కాంపౌండ్లు ఉన్నటువంటి ఇతర పాఠశాలల విద్యార్థులను, సిబ్బందిని పరీక్ష ప్రారంభం నుండి పరీక్ష ముగిసే వరకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతించకూడదని తెలిపారు. సూచనలను కచ్చితంగా పాటించాలి ఏ విధమైన పొరపాటు జరిగిన కఠినమైన చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. ఈ వీడియో కాన్ఫరెన్సు లో అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్, స్తానిక సమస్తలు అదనపు కలెక్టర్ సుదీర్, జిల్లా విద్యాధికారి రేణుకా దేవి , మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు ఎంఈఓ లు, టీఎస్ డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ లు తదితరులు పాల్గొన్నారు.10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన ఎలాంటి విషయాలకైనా ఇట్టి కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్: 08416 235245. కు కాల్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోగలరని కోరారు.

## అసెంబ్లీలో ఆమోదం పొందడం హర్షనీయం

### గజ్వేల్ లో జాగృతి నాయకురాలు మమతరెడ్డి ఆధ్వర్యంలో సంబురాలు



**అక్షర విజేత గజ్వేల్ :**

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కృషి, పోరాట ఫలితంగానే బీసీలకు రిజర్వేషన్ల పెంపునకు రెండు వేర్వేరు బిల్లులనును ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టించిందని జాగృతి సిద్దిపేట జిల్లా నాయకురాలు బత్తుల మమతా రెడ్డి అన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం గజ్వేల్ బస్టాండ్ వద్ద జాగృతి నాయకురాలు మమతా రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మహిళలతో కలిసి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి ఎమ్మెల్సీ కవిత వారి కోసం నడుం బిగించారన్నారు. బీసీ ఉద్యమాన్ని విస్తృత పరిచి ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంలో ఆమె విజయం సాధించారన్నారు. జాగృతి ఆధ్వర్యంలో మూడు వేరువేరు బిల్లుల కోసం కొట్లాడితే ఒకే బిల్లు పెట్టి చేతులు దులుపుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి కుట్ర చేశారన్నారు. కవిత చేసిన పోరాట ఫలితంగానే బీసీ రిజర్వేషన్ బిల్లు శాసనసభలో ఆమోదం పొందిందన్నారు. గతంలో విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జాగృతి మహిళా నేతలు లక్ష్మీ, రేణుక, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన

# మాజీ పట్టణ అధ్యక్షులు ముద్దం

**అక్షర విజేతచొప్పదండి:**



సోమవారం అసెంబ్లీ సమావేశాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు బీసీ కుల గణన చేపట్టి దాని ఆధారంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన బీసీలకు స్థానిక సంస్థల్లో మరియు విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ కొరకు రెండు బిల్లులు పెట్టి పాస్ చేయించడం జరిగింది ఈ సందర్భంగా బీసీ సమాజం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యమన్న కి మరియు తెలంగాణ ప్రభుత్వ మంత్రులు ఎమ్మెల్యేలు అందరికీ కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా మాజీ పట్టణఅధ్యక్షులు తిరుపతి గౌడ్ మాట్లాడుతూ ఈ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి అక్కడ నెగ్గేల మన రాష్ట్ర కేంద్ర మంత్రులు చొరవ తీసుకోవాలని కోరడం జరిగింది బీసీ రిజర్వేషన్ తో రాజకీయంలో విద్యా ఉద్యోగంలో బీసీలకు తగిన అభివృద్ధి జరుగుతుందని మాట్లాడారు

# బూరుగుపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ లైబ్రరీ ప్రారంభం

**విద్యార్థులు విద్యలో రాణించాలి డీఈఓ శ్రీనివాస్ రెడ్డి**




**అక్షర విజేత గజ్వేల్ :**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బురుగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛంద సంస్థలైన లయన్స్ క్లబ్ ఆఫ్ గజ్వేల్ స్నేహ మరియు టి వై ఆర్ ఫౌండేషన్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన నూతన ఇంగ్లీష్ ల్యాబ్ మరియు లైబ్రరీని జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ త్వరలో జరగబోవు వార్షిక పరీక్షలను ఎలాంటి ఒత్తిడి లేకుండా రాయాలని, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, బాగా చదివి మంచి ఫలితాలను సాధించాలని,అదేవిధంగా జీవితంలో ఒక మంచి లక్ష్యం పెట్టుకొని దానిని సాధించుటకు నిరంతరం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఫాస్ట్ ప్రసిడెంట్ సత్యనారాయణ,పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, రఫీక్, అర్జున్, కవిత, ప్రసన్నలక్ష్మి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాపిరెడ్డి, ఉపాధ్యాయులు పోచయ్య, స్వామి, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




### ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు జారీ చేసిన సర్క్యులర్ ను వెంటనే వెనక్కి తీసుకోవాలి

**ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల అరెస్టును ఖండించిన మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి**



**అక్షరవిజేత,పాపన్నపేట**

ఈనెల 13 న ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు జారీ చేసిన సర్క్యులర్ ను వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే, ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల విద్యార్థి విభాగం మాజీ అధ్యక్షులు పట్లోళ్ల శశిధర్ రెడ్డి ముఖ్యమంత్రి కి బహిరంగలేఖ ను వ్రాశారు. విశ్వవిద్యాలయాలలో విద్యార్థుల సమస్యలు పరిష్కరించడానికి కొరకు ప్రజాస్వామ్యక పద్ధతిలో నిరసనలు ధర్నాలు తెలపడం సహజమన్నారు. శాంతియుతంగా ధర్నా చేస్తున్న ఓయు విద్యార్థులను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఉస్మానియా యూనివర్సిటీ, కాకతీయ యూనివర్సిటీలో తోపాటు రాష్ట్రంలోని అన్ని అనుబంధ డిగ్రీ కళాశాలలో ప్రభుత్వమ, ప్రైవేటు కళాశాలలో ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, ఎంబీబీఎస్, ఐటిఐ తదితర అన్ని కళాశాలలో విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించినట్లయితే ఇలాంటి ధర్నాలు రాస్తారోకోలు ఆందోళనలు ఉండవన్నారు. వెంటనే ముఖ్యమంత్రి రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని కళాశాలకు సంబంధించినటువంటి విద్యార్థి సంఘాలకు వెంటనే ఎన్నికలు నిర్వహించే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని శశిధర్ రెడ్డి కోరారు. ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీలో ధర్నా చేస్తున్నటువంటి విద్యార్థులను అకారంగా అరెస్టు చేసి వారిని పోలీస్ స్టేషన్లో ఉంచడాని తీవ్రంగా ఖండిస్తున్నట్లు శశిధర్ తెలిపారు.

# విరివిగా పంట రుణాలు పంపిణీ చేయాలి

**జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశంలో అదనపు కలెక్టర్**






**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**

ఆయా రంగాలకు రుణాల పంపిణీలో నిర్దేశిత లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేందుకు బ్యాంకర్లు కృషి చేయాలని అదనపు కలెక్టర్ అంకిత్ సూచించారు. పంట రుణాల పంపిణీకి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని హితవు పలికారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ త్రైమాసిక సమావేశం జరిగింది. ఖరీఫ్,రబీ సీజన్లకు సంబంధించి కేటాయించిన లక్ష్యాలు,సాధించిన ప్రగతి,వచ్చే రానున్న సీజన్ లో రైతాంగానికి అందించాల్సిన పంట రుణాలు తదితర అంశాలపై ఆయా బ్యాంకుల వారీగా అదనపు కలెక్టర్ సమీక్షించారు. పూర్తి స్థాయిలో పంట రుణాల లక్ష్యాన్ని సాధించేందుకు బ్యాంకర్లు చొరవ చూపాలని,రుణ పంపిణీ లక్ష్యాన్ని అధిగమించాలని అన్నారు. ఆయా రంగాల్లో పలు బ్యాంకులు లక్ష్యానికి అనుగుణంగా రుణాలు అందిస్తుండగా,మరికొన్ని బ్యాంకులు వెనుకంజలో ఉండిపోతున్నాయని అన్నారు. క్రమం తప్పకుండా సమీక్ష జరుపుతూ,వంద శాతం లక్ష్యాల సాధనకు కృషి చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు బ్యాంకింగ్ సేవలను సమర్థవంతంగా అందించాలని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు గాను అర్హత కలిగిన రైస్ మిల్లర్లకు వెంటదివెంట బ్యాంకు గ్యారంటీలను మంజూరు చేయాలని బ్యాంకర్లకు సూచించారు. వ్యవసాయ శాఖతో పాటు ఇతర పశు సంవర్ధక,ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ తదితర శాఖలతో సమన్వయము చేసుకుని ప్రభుత్వ పథకాల కింద ఎంపికైన లబ్దిదారులకు సకాలంలో రుణాలు అందించి స్వయం ఉపాధికి చేయూతనివ్వాలని హితవు పలికారు. రుణాలు తీసుకున్న వారు యూనిట్లు స్థాపించారా లేదా అన్నది నిశితంగా పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. స్వయం సహాయక సంఘాలకు పూర్తి స్థాయిలో లింకేజీ రుణాలు పంపిణీ చేయాలని,సబ్సిడీ రుణాల పంపిణీలో జాప్యం చేయవద్దని సూచించారు. వీధి వ్యాపారులకు విరివిగా ముద్ర రుణాలతో పాటు స్టాండ్ అప్ ఇండియా కింద రుణాలు అందించాలన్నారు. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత యువతకు స్వయం ఉపాధి కోర్సుల్లో అందిస్తున్న శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న వారికి యూనిట్ల స్థాపన కోసం రుణాలు అందించేందుకు చొరవ చూపాలన్నారు. ఈ సమావేశంలో ఆర్బీఐ ఎల్.డీ.ఓ పృథ్వీ,డీఆర్డీఓ సాయాగౌడ్,లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ అశోక్ చవాన్,నాబార్డు ఏజీఎం ప్రవీణ్ కుమార్,మెప్మా పీ.డీ రాజేందర్,జిల్లా పరిశ్రమల కేంద్రం మేనేజర్ సురేష్ కుమార్,వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

# నిజామాబాదు,ఆర్మూర్ పట్టణ పరిధిలో ఫుట్ పాత్ అక్రమనలను తొలగించిన ట్రాఫిక్ పోలీసులు





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**

నిజామాబాద్ నగరంలోని దేవీ రోడ్డు, రైల్వే స్టేషన్ రోడ్డు దుకాణాల ముందు ఉన్న ఫుట్ పాత్ దుకాణాల యజమానులు చిరు వ్యాపారులు అక్రమంగా కబ్జా చేసి వ్యాపారాలు సాగిస్తుండడంతో వాహనాల రాకపోకలకు, ప్రజలకు అసౌకర్యంగామారిందని రోజురోజుకు వాహనదారులు ట్రాఫిక సమస్యలు ఎదుర్కొంటున్నందున అక్రమణలను తలగించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తెలిపారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఐ.పి.ఎస్, ఉత్తర్వుల ప్రకారం నిజామాబాదు ట్రాఫిక్ ఏ.సి.పి ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలోని దేవీ రోడ్డు, రైల్వే స్టేషన్ రోడ్డు దుకాణాల ముందు ఉన్న ఫుట్ పాత్ దుకాణాల యజమానులు చిరు వ్యాపారులు అక్రమంగా కబ్జా చేసి వ్యాపారాలు సాగిస్తుండడంతో వాహనాల రాకపోకలకు, ప్రజలకు అసౌకర్యంగామారిందని రోజురోజుకు వాహనదారులు ట్రాఫిక సమస్యలు ఎదుర్కొంటున్నందున అక్రమణలను తొలగించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. అక్రమణాలను ట్రాఫిక్ ఏ.సి.పి, ట్రాఫిక్ సిబ్బందితో కలిసి అక్రమానాలను తొలగించి ట్రాఫిక్ కు ఆటంకాలు కలగకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అంతేకాకుండా ఆర్మూర్ బస్టాండ్ ముందర కూడా అక్రమంగా ఆక్రమించినటు వంటి ఫుట్పాతులను తొలగించినట్లు తెలిపారు.

# ఉద్రిక్తతకు దారి తీసిన అంగన్వాడీల కలెక్టరేట్ ముట్టడి

**ఆందోళనకారులను అడ్డుకున్న పోలీసులు. అరెస్టులతో దద్దరిల్లిన కలెక్టరేట్.**

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**

అంగన్వాడీ ఉద్యోగుల ఆందోళనలో భాగంగా కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తత పరిస్థితులకు దారితీసింది. మంగళవారం ఉదయం పెద్ద ఎత్తున అంగన్వాడీ కార్య కర్తలు,ఆయాలు కలెక్టరేట్ కార్యాలయానికి చేరుకుని ఉద్యోగులు ఎవరూ లోనికి వెళ కుండా కలెక్టరేట్ గేట్లకు అడ్డంగా కూర్చొని నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ కు చేరు కున్న పోలీసులు అంగన్వాడీ కార్యకర్తలతో బెదిరింపులకు పాల్పడటంతో సిఐటియు నాయకులు పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. ప్రధాన గేట్ వద్ద ఆందోళనకారుల ను అడ్డుకుని లోనికి వెళ్లకుండా కట్టడి చేశారు. ఆందోళనకారులను అరెస్టు చేసిన వారిని వివిధ పోలీస్ స్టేషన్ల కు తరలించా రు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారం అనేక మార్లు ప్రభుత్వానికి జిల్లా అధికారులకు విన్నవించు కున్నప్పటికీ అంగన్వాడీల సమస్యల పరిష్కా రం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహించటం తో 15 నెలల అనంతరం ఓపిక నశించిన అంగన్వాడీ కార్యకర్తలు శాంతియుత నిరసనకు బడ్జెట్ సమావేశాల సందర్భంగా నైనా ప్రభుత్వం నిర్దిష్ట హామీని ఇవ్వాలని నిర్ణయించటం జరిగిందన్నారు. ఒకవైపు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగులకు కేటాయించే బడ్జెట్ను ప్రతి సంవత్సరం తగ్గిస్తూ ఐ సి డి ఎస్ వ్యవస్థను నిర్వీర్యం చేసే పద్ధతుల్లో పీఎం శ్రీ పథకాన్ని తీసుకొచ్చారని??నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయాలని తద్వారా అంగన్వాడీ ఉద్యోగుల భద్రతకే ముప్పు వాటిలో విధానం కొనసాగుతుందని దానిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ ఉద్యోగులు చేసిన 24 రోజుల సమ్మె సందర్భంగా ప్రభుత్వంలో ఉన్న పెద్దలు అంగన్వాడి ఉద్యోగులకు ఎనిమిది వేల రూపాయల వేతనం ఇస్తామని భద్రత కల్పిస్తామని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను టీచర్కు రెండు లక్షలు ఆయాకు లక్ష రూపాయలు చెల్లిస్తామని హామీ ఇచ్చి వాటిని అమలు జరపకపోగా పది నెలల నుండి సెంటర్ హద్దులు కూరగాయల బిల్లులు కే డి ఏ లు బకాయిలు పెట్టడంతో అంగన్వాడీ ఉద్యోగుల పైన ఆర్థిక భారం పడుతుందన్నారు. వేతనాల్లో నుండే వాటిని భరించాల్సి వస్తుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా అంగన్వాడీ కార్యకర్తల పైన కేంద్ర ప్రభుత్వం ఆన్లైన్ రిపోర్టుకు ఒక యాప్ ను రాష్ట్ర ప్రభుత్వం మరొక యాప్ను ప్రవేశపెట్టి ఉన్నతాధికారులు చేయని పనులన్నీ ఆన్లైన్లో అంగన్వాడీ కార్యకర్తలతో చేయించటం మూలంగా తీవ్రమైన పని భారం పడుతుందని దీన్ని ఉపసంహరించుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించని పక్షంలో ఈ పోరాటం మరింత పెద్ద ఎత్తున కొనసాగిస్తామని హెచ్చరించారు. అంగన్వాడీల పోరాటానికి సంఘీభావం గా సిపిఎం జిల్లా కార్యదర్శి యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు రమేష్ బాబు పాల్గొని మాట్లాడారు. అరెస్టు అయిన నాయకులు విడుదల అయ్యేంతవరకు అంగన్వాడీ కార్యకర్తలందరూ కలెక్టరేట్ వద్దనే బయట ఆందోళన చేయడంతో అరెస్టు చేసిన వారిని విడుదల చేశారు. దీంతో ఆందోళన విరమించారు.



# రాజేంద్రనగర్ గ్రామ ప్రజల సమస్యను పరిష్కరించండి

**అసెంబ్లీ సమావేశంలో గొంతిప్పిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**
**ప్రజలు అడిగింది చేయకపోతే నేనెందుకు**
**హనుమాన్ నగర్,భూపాల్**
**నగర్ జలాల్ బాబా నగర్ గ్రామాలకు పట్టాలి ఇవ్వాలి**
**కాంగ్రెస్ ప్రభుత్వం పైన పూర్తి విశ్వాసముంది**
**నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటా**



అక్షర విజేత రాజేంద్రనగం

హనుమాన్ నగర్,భూపాల్ నగర్ జలాల్ బాబా నగర్ ప్రజలకు వెంటనే పట్టాలు ఇవ్వాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు. ప్రజలు అడిగింది చెయ్యడమే నా బాధ్యతని అన్నారు.మంగళవారం ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ...... గత 40 ఏళ్లుగా ఫారెస్ట్ భూముల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని హనుమాన్ నగర్,భూపాల్ నగర్ జలాల్ బాబా నగర్ గ్రామాల ప్రజలు ఇండ్లు నిర్మించుకొని నివాసముంటున్నారని వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వాలని గత ముఖ్యమంత్రులు వైయస్ రాజశేఖర్ రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి, కెసిఆర్ లను అడగడం జరిగిందని కానీ ఇంతవరకు పరిష్కారం కాలేదని వాపోయారు. వారికి ప్రతి ఎన్నికల్లో పట్టాలు ఇస్తామని హామీ ఇవ్వడం జరుగుతుందని నన్ను నియోజకవర్గ ప్రజలు నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని వారు అడిగినది చేయాల్సిన బాధ్యత నాపై ఉందని పేర్కొన్నారు. ఆ గ్రామంలో నీళ్లు రోడ్లు వేయాలనా ఇబ్బందికరంగా మారిందని అధికారులు, మంత్రులు సమక్షించి సమస్యను పరిష్కరించాలని కోరారు.ఈ ప్రభుత్వమైనా ఆ గ్రామ ప్రజలకు పట్టాలులు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి పైన పూర్తి విశ్వాసం ఉందని అన్నారు. ప్రజలు నన్ను నాలుగు సార్లు గెలిపించారని వాళ్ళ అడిగింది నేను చేయకపోతే నేను ఎందుకని ఆవేదన వ్యక్తం చేశారు....

# 15 మంది డీఎస్పీలకు పదోన్నతులు




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

రాష్ట్రంలోని 15 మంది డీఎస్పీలకు పదోన్నతులు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి రవిగుప్త ఉత్తర్వులు జారీ చేశారు. రాష్టంలోని వివిధ జిల్లాల్లో ఏసీపీ, డీఎస్పీలకు అదనపు ఎస్పీలుగా పదోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అందులో ప్రధానంగా హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ, నల్గొండ, నిజామాబాద్ కమిషనరేట్ లో పనిచేస్తున్న డీఎస్పీలకు ఏఎస్పీలుగా ప్రమోషన్లు ఇచ్చారు. నిజామాబాద్ స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ శ్రీనివాస్ రావుకు పదోన్నతి కల్పించి డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఇపపటి వరకు కొత్తగా పదోన్నతి పొందిన అదనపు ఎస్పీలకు ఎవరికీ పోస్టింగ్ లు ఇవ్వలేదు.

# తంగళ్లపల్లి పోలీస్ స్టేషన్ సందర్శించిన జిల్లా ఎస్పీ..





అక్షర విజేత, తంగళ్లపల్లి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :

తంగళ్లపల్లి పోలీస్ స్టేషన్ ను మంగళవారం జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే సందర్శించారు. స్టేషన్ పరిసరాలు, స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో స్వాదీనం చేసుకున్న వాహనాల వివరాలు, స్టేషన్ పరిధిలో నమోదవుతున్న, నమోదైన కేసుల వివారలు, స్టేషన్ రికార్డ్ లను పరిశీలించి, పెండింగ్ కేసులపై అరా తీసి త్వరగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ స్టేషన్ లో నమోదైన కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందిస్తూ, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేసారు. పోలీసు స్టేషన్ లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షన్, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు మొదలుగు విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడి వారికి కేటాయించబడిన విధులు అడిగి తెలుసుకొని, బ్లూ కోల్ట్, పెట్రో కార్ సిబ్బంది 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను తనిఖీ చేయాలని, స్టేషన్ పరిధిలో సీసీటీవీల ఏర్పాటుపై దృష్టి సారించి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా అధికారులు, విలేజ్ పోలీస్ అధికారులు తరచు గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో మమేకమవుతు ప్రజలకు చట్టాల మీద, డయల్100, షీ టీమ్స్, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాలు తదితర అంశాల మీద అవగాహన కల్పించాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరు కృషి చేయాలని, సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ మొగిలి, ఎస్.ఐ రామ్మోహన్ సిబ్బంది ఉన్నారు.

# వైద్య సేవల డిజిటలైజేషన్‌పై శిక్షణ

## డిఎంహెచ్ ఓ రాజశ్రీ



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

జిల్లా వైద్య ఆరోగ్య శాఖలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అందిస్తున్న సేవలను ఈహెచ్ఎంఐఎస్ లో డిజిటలైజేషన్ చేయడంపై శిక్షణ కార్యక్రమాన్ని పి హెచ్ సి ల లోని ఐటి రిలేటెడ్ పర్సన్ లకు డిఎంహెచ్ఓ కార్యాలయంలో నిర్వహించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా పిహెచ్ సి ల లో అందిస్తున్న సేవల్లో ఓ పి రిజిస్ట్రేషన్, మెడికల్ ఆఫీసర్ ఓపీ, ల్యాబ్ టెక్నీషియన్స్ సేవలు, ఫార్మసిస్ట్ సేవలను నూతన డిజిటలైజేషన్ కార్యక్రమం ఈహెచ్ఎంఐఎస్ లో నమోదు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సపోర్ట్ ఇంజనీర్ పృద్వీక, డీడీఎం నారాయణ , శ్రీనివాస్,సంపత్ వివిధ పి హెచ్ సి ల నుండి డి ఈ ఓ లు, ఎల్ డి కంప్యూటర్ లు, నర్సింగ్ ఆఫీసర్ లు ,ఐ టి రిలేటెడ్ పర్సన్ లు పాల్గొన్నారు.

# తపస్పల్లి రిజర్వాయర్‌లోకి నీటిని విడుదల చేయాలని కొమురవెల్లి తాసిల్దార్‌కి వినతి




అక్షర విజేత, కొమురవెల్లి:

సిద్దిపేట జిల్లా కొమరవెల్లి మండల కేంద్రంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సూచన మేరకు మంగళవారం రోజు కొమురవెల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కొమరవెల్లి మండలంలో ఎండిపోతున్న వరి పొలాల రైతుల పక్షాన తపస్పల్లి రిజర్వాయర్ లోనికి నీటిని విడుదల చేసి కాలువల ద్వారా రైతులకు నీరు అందించాలని మండల కేంద్రంలో రైతుల పక్షాన ధర్నా చేయడం జరిగింది. కొమురవెల్లి మండలం తహసిల్దార్ కి వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం తపస్పల్లి రిజర్వాయర్ లోనికి నీటిని విడుదల చేయాలని తాసిల్దార్ ద్వారా వినతిపత్రం ఇచ్చి తెలియజేయడం జరిగింది. తపస్పల్లి రిజర్వాయర్లోనికి వెంటనే నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోకపోతే రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ అండగా నిలబడి రైతులకు నీళ్లు ఇచ్చే అంతవరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై కొమురవెల్లి మండల టిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుంది.

# త్రాగు నీటికి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు..

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ...**
**యుద్ధ ప్రాతిపదికన ప్రత్యామ్నాయ నీటి సరఫరా పనులు చేపట్టాలి**
**త్రాగు నీటి సరఫరా పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**





అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :

వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడ త్రాగునీటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ త్రాగు నీటి సరఫరా, సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా త్రాగు నీటి సరఫరాలో భాగంగా చేపట్టిన పనులు, ప్రస్తుతం నీటి సరఫరా జరుగుతున్న ఆవాసాలు, వాటర్ సోర్స్, సమస్యాత్మక ప్రాంతాలు, సమ్మర్ యాక్షన్ ప్లాన్ తదితర అంశాలను కలెక్టర్ మండలాల వారీగా సమీక్షించే అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ జిల్లాలో తక్కువగా త్రాగునీరు అందుతున్న గ్రామాలు, భూగర్భ జలాలు తగ్గడం వల్ల అధికంగా పైప్ లైన్ నీటి పై ఆధార పడటం వంటి పలు కారణాలవల్ల నీటి ఇబ్బందులు వచ్చే ఆస్కారం ఉన్న ప్రాంతాలను గుర్తించి అవసరమైన ముందు జాగ్రత్త చర్యలను పకడ్బందీగా చేపట్టాలని, గ్రామాలలో వెంటనే చేపట్టాల్సిన చర్యల ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. సిరిసిల్ల జిల్లాకు సంబంధించి మిడ్ మానేర్, అప్పర్ మానేర్ నుంచి త్రాగు నీరు వేములవాడ లోని గుర్రంవానిపల్లి 120 ఎం.ఎల్.డి, గంభీరావు పేట్ మండలంలోని కోలమడ్డి 7 ఎం.ఎల్.డి వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ల నుంచి 300 ఆవాసాలు ( 271 రూరల్, 29 అర్బన్) నీటి సరఫరా జరుగుతుందని అన్నారు. వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడ త్రాగు నీటి సరఫరా ఇబ్బందులు రాకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. జిల్లా లోని 75 జనావాసాలలో కొన్ని ప్రాంతాలలో త్రాగు నీటి ఇబ్బందులు వచ్చే అవకాశం ఉన్నందున అక్కడ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. మండలంలో సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రైవేట్ పంప్, బోరు బావులను హైరింగ్ కు తీసుకోవాలని అన్నారు. వేసవి కాలంలో త్రాగునీటి సమస్యలు వచ్చే ప్రాంతాలను గుర్తించి అక్కడ స్థానికంగా ఇతర నీటి సరఫరా సోర్స్ లను గుర్తించాలని అన్నారు. ప్రతి మండలంలో త్రాగునీటి సరఫరా ఏ ఆవాసాలకు ఇబ్బంది అవుతుంది వివరాలు తెలుసుకొని, అక్కడ వేరే మార్గాల ద్వారా త్రాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో త్రాగునీటి సరఫరా లీకేజీ లను ఎప్పటికప్పుడు అరి కట్టేలా చర్యలు తీసుకోవాలని, నీటి వృథాను నివారించాలని అన్నారు. సమస్యాత్మక ఆవాసాల పరిధిలో హ్యాండ్ పంపు, బోర్ బావులు వివరాలు సేకరించాలని అన్నారు. పబ్లిక్ వాటర్ సప్లై పరిధిలో మరమ్మత్తుకు గురైన పాత పంపుల మరమ్మత్తు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. వేములవాడ, సిరిసిల్ల పట్టణాలలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో మిషన్ భగీరథ గ్రిడ్ నుంచి అవసరమైన నీరు రాని పక్షంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో డిఆర్డిఓ శేషాద్రి, మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా ఈఈ లు జానకి, శేఖర్ రెడ్డి, డి. రాము, ఏఈ లు, ఎంపీడీవో లు, మునిసిపల్ కమీషనర్లు సమ్మయ్య, అన్వేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగర ప్రీత మ్ కి వినతి పత్రం

గరిడేపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నకిరేకంటి సతీష్

అక్షర విజేత గరిడేపల్లి

హైదరాబాద్ లోని డి ఎస్ ఎస్ భవన్ లో మంగళవారం రోజు ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రీతమ్ ను కలిసి రాజీవ్ యువ వికాసం పథకం ఆన్లైన్ చేసే క్రమంలో కొంతమంది కార్పొరేషన్ లోను తీసుకోకున్న తీసుకున్నట్టు వారికీ ఇంతకు ముందు ఉన్న ఐడి నే ఆన్లైన్ లో చూపిస్తుంది ఇలాంటి సమస్య ఉన్న వారందరికీ న్యాయం చేయాలనీ ఈ సందర్భంగా వివరించడం జరిగింది. దీనిపై ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రీతమ్ వెంటనే స్పందించి రెండు మూడు రోజులలో ఇట్టి మస్యను పరిష్కారం చేస్తామని నగరి ప్రీతమ్ హామీ ఇచ్చారు



# మహేశ్వరంలో పార్టీలకు అతీతంగా అఖిలపక్ష సమావేశం

**మహేశ్వరాన్ని మహానగరంగా తీర్చిదిద్దుతున్న సీఎం**
**పోర్తు సిటీ లిస్టులో కానరాని మహేశ్వరం నియోజకవర్గం పేరు**
**హైదరాబాద్కు కూత వేట దూరంలో ఉన్న మహేశ్వరం**
**మహేశ్వరం మండలం ఫోర్తు సిటీలో కలపాలి**
**లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమాన్ని కొనసాగిస్తాం**
**మహేశ్వరం జెఎసి అధ్యక్షుడు సీనియర్ ఒత్తుల రఘుపతి**




అక్షర విజేత మహేశ్వరం

మహేశ్వరం నియోజకవర్గంగా ఏర్పడి చాలా సంవత్సరాలు అవుతుంది... హైదరాబాద్ సిటీకి ఇంత దగ్గరలో ఉండి కూడా మహేశ్వరం నియోజకవర్గం చాలా తక్కువగా అభివృద్ధి చెందిందని చెప్పుకోవచ్చు.. దీనికి తోడుగా ఫోర్త్ సిటీ లిస్ట్ లో మన మహేశ్వరం పేరు లేదు.. దీనికి కారణాలేంటో తెలియదు....కానీ ఫోర్త్ సిటీలో మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలని కలపాలని మహేశ్వరం మండలానికి చెందిన అన్ని రాజకీయ పార్టీల పెద్దలు అందరూ ఏకతాటిపై రావడం చాలా సంతోషకరం.

**ఈ పోరాటానికి అన్ని గ్రామాల ప్రజలు ముందుకు రావాలి....**

నిన్న రఘుపతి, మహేశ్వరం మండలానికి జరిగిన అన్యాయం గురించి చాలా బాగా మాట్లాడారు..

ఎందుకంటే పేరేమో మహేశ్వరం ఉంటది, కానీ ఇవి అన్ని వేరే విలేజ్ లో ఉంటాయి....

ఎక్సబీ డీసీపీ ఆఫీస్,

టీజీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్...ఒక నియోజకవర్గం డెవలప్మెంట్ కావాలి అంటే గవర్నమెంట్ ఆఫీసులు కానీ ఇతర కార్యాలయాలు ప్రతి ఒక్కటి మహేశ్వరం లోకల్ లోనే ఉండాలి. ఆర్డీఓ ఆఫీస్ , కలెక్టర్ ఆఫీస్ లు, ప్రతీది కూడా మహేశ్వరం లోకల్ లో వుంటే మన మహేశ్వరం డెవలప్మెంట్ అవుతుంది....

మహేశ్వరం గ్రామానికి ఇలాంటి సమస్యలు వచ్చినప్పుడు రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీలు సమస్యపై కలిసి పోరాడాలని అందరూ కలిసికట్టుగా ఉండాలని కోరుతున్నాం. కాకి ఈశ్వర్ ముదిరాజ్, యాదిష్, సుదర్శన్ యాదవ్, యాదగిరి గౌడ్, రవికుమార్, అంగ్య నాయక్, కంది రమేష్, నరసింహ యాదవ్, కృష్ణ నాయక్, వనంపల్లి శ్రావణ్, కర్నాటి చంద్రకాంత్, తదితరులు పాల్గొన్నారు

## శ్రీసాయి స్కూల్ ప్రాజెక్టు ఎగ్జిబిషన్



అక్షరవిజేత,పాపన్నపేట

పాపన్నపేట మండలం నార్సింగ్ శ్రీ సాయి స్కూల్ లో మంగళవారం ప్రాజెక్ట్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, చంద్రాయన్-3, వాటర్ప్యూరిఫైడ్,వాల్కనో,ఎయిర్ పొల్యూషన్ తోపాటు 50 ప్రాజెక్టులను విద్యార్థులు చేశారు. ఈ కార్యక్రమానికి స్టూడెంట్స్,పేరెంట్స్ పాఠశాలనుసందర్శించి, విద్యార్థుల ప్రతిభను చూసి వారిని అభినందించారు.ఈకార్యక్రమంలో యజమాన్యం భాస్కర్, నరేష్, మహేష్, శివ, ఉపాధ్యాయులు వినోద్, శ్రావణి, షమీనా, వివేక్, రమేష్, రాజ్యలక్ష్మి, సింధూర, ప్రియాంక, సప్న, చైతన్య, వందన, పూజిత తదితరులు పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు యాజమాన్యం బహుమతులు అందజేసి అభినందించారు.



## పొట్టి శ్రీరాములు విద్యాలయం పేరుమార్పుపై ఇందూరులో భగ్గుమన్న ఆర్యవైశ్యులు ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

పొట్టి శ్రీరాముల విద్యాలయం పేరుమార్పుపై ఇందూరులో ఆర్యవైశ్యులు భగ్గుమన్నారు. మంగళవారం ధర్నా చౌక్ నుంచి భారీ సంఖ్యలో పాల్గొని భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం ధర్నా చౌక్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ ప్రభాకర్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు విద్యాలయం పేరుమార్పు- వైశ్య జాతికే అవమానమని అన్నారు.ఇందూర్ ఆర్యవైశ్యులు ముక్తకంఠంతో నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు.పొట్టి శ్రీరాములు పేరుమార్పుపై ప్రభుత్వం పునారాలోచన చేయాలని ఆర్యవైశ్యులు డిమాండ్ చేశారు.?ఆర్యవైశ్యుల ముద్దుబిడ్డ ఆయన పొట్టి శ్రీరాములు పేరు మార్పును వెంటనే ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం తీరు మార్చుకోకుంటే పెద్ద ఎత్తున ఆర్య వైశ్యులు కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేలా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఆర్యవైశ్యుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి పేరు మార్పుపై పునరాలోచించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు- శానిటరీ నాప్కిన్స్పంపిణీ

అక్షరవిజేత, పాపన్నపేట

మండల కేంద్రమైన పాపన్నపేటలోని కస్తూరిబా కేజీబీవీ విద్యార్థులకు జీవన్ ఆదర్శ సొసైటీ, నిహారిక ఫౌండేషన్ సభ్యులు పరీక్ష ప్యాడ్లు, శానిటరీ నాప్కిన్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సభ్యులు నిరుపమా, నాగేశ్వరరావు, సక్రుబాయ్ లు మాట్లాడుతూ కేజీబీవీ పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థినిలు వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన పెంచుకోవాలని, చక్కగా చదివి,10వ తరగతిలో 10 జీపీఏ మంచి ఉత్తీర్ణత సాధించాలని పిలుపునిచ్చారు. వచ్చే విద్యా సంవత్సరం 10 నెలల పాటు నాప్కిన్స్ పంపిణీ చేస్తామన్నారు. పాపన్నపేటలో 400 నాప్కిన్స్, 30 పరీక్ష ప్యాడ్లు, కొల్చారంలో 490 నాప్కిన్స్, 38 పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ టి లు మమత, జ్యోతి పాల్గొన్నారు.



## విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలి

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ...**
**కుక్కకాటుకు గురైన బాలికకు పరామర్శ...**



అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :

కుక్క కాటుకు గురై, గాయపడిన విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని చిన్నబోనాల సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయంలో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థిని గొట్టేముక్కల సువర్ణ పై వీధి కుక్క దాడి చేసి గాయపర్చింది. దీంతో విద్యాలయం సిబ్బంది వెంటనే అప్రమత్తమై ఆ విద్యార్థినిని సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థినిని జిల్లా కలెక్టర్ మంగళవారం పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిపై సూపరింటెండెంట్ లక్ష్మీనారాయణ ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలని, పూర్తిగా కోలుకున్న తర్వాత డిశ్చార్జ్ చేయాలని సూచించారు. విద్యార్థినికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకుంటామని ఆమె తల్లితండ్రులకు కలెక్టర్ భరోసా ఇచ్చారు. అనంతరం ఆసుపత్రిలోని వార్డులను, బ్లడ్ బ్యాంక్ ను కలెక్టర్ పరిశీలించారు. వివిధ అనారోగ్య సమస్యలతో చికిత్స పొందుతున్న పేషెంట్లతో మాట్లాడి, వైద్య సేవల తీరుపై వారి అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించడంలో అలసత్వం ప్రదర్శించకుండా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ ఆదేశించారు.

## ట్రైబల్ యూనివర్సిటీ విసిగా వైఎల్ శ్రీనివాస్ నియామకం

**అభినందనలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే పి శశిధర్ రెడ్డి**



అక్షరవిజేత,పాపన్నపేట

ట్రైబల్ యూనివర్సిటీ వైస్ చాన్స్ లర్ గా నియమితులైన వైఎల్ శ్రీనివాస్ ను మెదక్ మాజీ ఎమ్మెల్యే, ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల విద్యార్థి విభాగం మాజీ అధ్యక్షులు పట్లోళ్ల శశిధర్ రెడ్డి అభినందించారు.ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ క్లాస్ రిప్రెసెంటేటివ్ వై ఎల్ శ్రీనివాస్ ను ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ కాలేజెస్ మాజీ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు దాదాపుగా ఏడు కళాశాలకు చెందినటువంటి 25మంది నియామకం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. హైదరాబాదులోని స్మాన్లి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో వైఎల్ శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించారు. ఈ సమావే శానికి ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల మాజీ అధ్యక్షుడు మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆర్ట్స్ కాలేజీ మాజీ అధ్యక్షుడు సుధా కర్, ఆర్ట్స్ కాలేజీ మాజీ ఉపాధ్యక్షుడు రామ్ సింగ్, ఆర్ట్స్ కళాశాలకు చెందినటువంటి ఆర్ట్స్ కళాశాల మాజీ ప్రధాన కార్యదర్శి ఖలీల్, పీజీ కాలేజ్ ప్రెసిడెంట్, జనరల్ సెక్రటరీలు వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ఇన్స్ కాలేజీకి ప్రధాన కార్యదర్శి ప్రదీప్ రెడ్డి, సైన్స్ కళాశాల ఆఫీస్ బేరర్ కృష్ణారావు, వైస్ ప్రెసిడెంట్ సుధీర్, న్యాయ కళాశాల మాజీఅధ్యక్షులు శ్రీహరి, నంద్యాల దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొని వైఎల్ శ్రీనివాస్ కు శాలువాలు ఘనంగా సన్మానించారు.

## అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా శ్రీ శ్రీలక్ష్మీనరసింహస్వామి రథోత్సవం

అక్షర విజేత, రాయికల్:



ఉగ్రంవీరం మహా విష్ణుం! జ్వలంతం సర్వతో ముఖం నరసింహం భీషణం భద్రం మృత్యుర్మృత్యుమ్ నమామ్యహం! శ్లోకాన్ని పటిస్తున్న భక్తులచే పూజలందుకుంటున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి రథోత్సవం చెర్ల కొండాపూర్ గ్రామంలో అంగరంగ వైభవంగా జరిగింది. రాయికల్ మండలం చేర్ల కొండాపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా ఫాల్గుణ మాసం చవితి తిథిమంగళవారం రోజున శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఉత్సవమూర్తులకు శాస్త్రోక్తంగా వేద మంత్రోచ్చారణలతో ప్రత్యేక పూజలు నిర్వహించి రథముపై ఆసీనులను చేశారు. భక్తులు శ్రీ లక్ష్మీనరసింహస్వామి గోవిందా! శ్రీ లక్ష్మీనరసింహస్వామి గోవిందా! స్మరిస్తూ, భజనలు చేస్తూ, డబ్బు చప్పుళ్ళు మంగళ వాయిద్యాలు ధవతోల్ల మేకపిల్లల గావులు, చిన్నారుల కేరింతలు మధ్య భక్తులు భక్తిశ్రద్ధలతో రథమును లాగుతూ ఆలయం చుట్టూ తిప్పుతూ అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా రథోత్సవం నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో మండల నలుమూలల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ..



అక్షర విజేత, చందుర్తి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :

చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్వామి వివేకానంద సేవా సమితి సభ్యులు మంగళవారం పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శరత్ చంద్ర మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత ఆశయంతో పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం సేవా సమితి గ్రూప్ సభ్యులు మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి ఉన్నతమైన పేరు ప్రఖ్యాతలు తీసుకరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వివేకానంద సేవ సమితి సభ్యులు పత్తిపాక శ్రీనివాస్, కొడకంటి గంగాధర్, లోకొజు సతీష్, దురిశెట్టి రాజు, పంచెరుపుల దివ్య సాగర్, పాటి సుధాకర్, గొల్లపెల్లి సాయికృష్ణ, మూడపల్లి ముఖేష్, మోతుకుపెల్లి మధు, పత్తిపాక మల్లయ్య, గుర్రం నరేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.



printed , published and owned by DR.B.ANILKUMAR, @ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO:2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079, cell :7702866885 ,vijethatelugudaily@gmail.com